

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 09 మార్చి 2026

పేజీలు 15


# సత్యవేడులో అసత్య పాలన

2 ..Part..

కూటమి పార్టీలోనూ శంకరుడి పట్ల అసమ్మతి..!!






5లో..

సత్యవేడులో అసత్య పాలన శీర్షికన నేటి దినపత్రిక సూర్య పరిశోధనాత్మక కథనానికి ప్రజా మద్దతు లభించింది. వారి ఆవేదనను ప్రస్పటిస్తూ.. సత్యవేడులో అసత్య పాలన కథనం 2 ను పాఠకుల ముందుకు తీసుకొచ్చాం.




*కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి తీరు పట్ల తీవ్ర ఆగ్రహం...*
*అభివృద్ధి ముసుగులో ప్రజల ప్రాణాలతో చెలగాటమా..*
*తూర్పారబట్టిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాబు బాల గురువం..*
*మైనింగ్ మాఫియా కింగ్ పిన్ శంకర్ రెడ్డి అంటూ ఆగ్రహం..*
*ప్రజాగ్రహానికి మూల్యం తప్పదని మదన పడుతున్న తెలుగు తమ్ముళ్లు..*
*కూటమి పార్టీలోనూ శంకరుడి పట్ల అసమ్మతి..!!*

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓవైపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యేం దుకు పాటుపడుతున్నారు. కూటమి పార్టీల పొత్తు మరో 15 ఏళ్లు కొనసాగాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాక్షాత్తు అసెంబ్లీలోనే ప్రస్తావించారు. అయితే ఏముంది గర్వకారణం.. కొందరి స్వార్థపరుల స్వార్థానికి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది. అందుకు ప్రభలా ఉదాహరణగా నిలుస్తోంది సత్యవేడు నియోజకవర్గం.

సత్యవేడు, మేజర్‌న్యూస్







వివరాలు 8లో..

## అవును వాళ్లిద్దరు ఇష్టపడ్డారు..

ఆలయ చైర్మన్ పదవికి గ్రహణం వీడినట్టే..




అధికారుల నిర్లక్ష్యం.. ఆగని భూమాఫియా ఆగడాలు

# తీరంలో భూమాఫియా ఇష్టారాజ్యం

పాలకులు,అధికారుల అండతో రెచ్చిపోతున్న అక్రమార్కులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్** చిట్టమూరు మండలం తీర ప్రాంతంలో భూమాఫియా ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి.పాలకుల అండ దండలు, అధికారుల నిర్లక్ష్యం వెరసి ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. విలువైన కోట్ల రూపాయలు భూములు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అధికార పార్టీ అండదండలు, అధికారులకు పెద్ద మొత్తంలో ముట్ట చెప్పి భూమాఫియా చెలరేగిపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం తీర ప్రాంత పంచాయితీ బురదగాలి కొత్తపాలెం పరిధిలో భూమాఫియా సర్కార్ భూములపై సరికొత్త కుట్రలకు తెరదీసింది.గత 20ఏళ్లుగా ప్రభుత్వ భూములు భూ మాఫియా చేతిలో చిక్కుకున్నాయి. అయితే ఈ భూముల విలువ కోట్ల రూపాయలకు పైగానే

మిగతా 5లో..



## ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో 29వ శ్రీవేంకటేశ్వర వేదశాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు ప్రారంభం

8లో



5లో

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

# మహిళల అభ్యున్నతి, ప్రగతి కూటమితోనే..

**- ఎంఎల్‌ఏ పాశం**



**గూడూరు, మేజర్‌న్యూస్** మహిళల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి వెలకట్ట లేనిదని ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనజా కృష్ణ కల్యాణ మండపం నందు మహిళలతో సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఉన్న 3266 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా అందిస్తున్న రూ.304 కోట్ల 53 లక్షల 50 వేల చెక్కు ను అందించారు. డాక్టర్ పాశం సునీల్ కుమార్ గారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం లో మహిళల జీవనోపాధి, ఆర్థిక స్వేచ అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుంద న్నారు. ప్రతి మహిళా పారిశ్రామిక వేత్త కావాలన్న ఆకాంక్షతో 2025-26 సంవత్సరంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలగా తీర్చిదిద్దగా 2026-27 సంవత్సరానికి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మహిళల అభ్యున్నతి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంద న్నారు. ఇంకా ఈ సమావేశంలో పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ లీలావతి, వాకాడు ఎఎంసి ఛైర్మెన్ దార ప్రమీల, మట్టం శ్రావణి, కొడిపర్తి కల్పన, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ, తెలుగుదేశం నాయకులు పట్టాభిరెడ్డి, చంద్రమౌళినయుడు, అబ్దుల్‌రహీమ్, వెంకటేశ్వర్లురాజు, దార సురేష్, పొదుపు మహిళలు, పెద్ద సంఖ్యలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజేత(మహిళ)లకు సన్మానం



**గూడూరు, మేజర్‌న్యూస్** మహిళా అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటు పడుతుందని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావ్ తెలిపారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జనసేన వీరమహిళ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నిర్వహించిన వివిద పోటీ పరీక్షల్లో విజయం సాధించిన గూడూరుకు చెందిన పలువురు మహిళలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర రావు మాట్లాడుతూ మహిళలు తాము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ దేశం, సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనంతరం పిఓసి మోహన్ మాట్లాడుతూ మహిళలకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త సృజన, శివాలయం ధర్మకర్త జయలక్ష్మి, పెంచలమ్మ ,ఆయేషా, పట్టణ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ , సుభాన్,సాయికిరణ్ , మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పూతలపట్టు 71వ జాతీయ రహదారి కొత్తూరు నందు శనివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్సై దారం ఆదిలక్ష్మి ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. పోలీసుల కథనం మేరకు మైసూరు నుండి విజయవాడ కూల్ డ్రింక్స్ తీసుకువెళ్తున్న లారీ కొత్తూరు వద్ద సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుండి వస్తున్న బైక్ డీ కొంది.ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులలో బోడేద్దుల భరత్ (20) అక్కడికక్కడికే మరణించగా, మణికుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు.మృతులు ఏర్పేడు మండలంలోని సరస్వతి కండ్రిగ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.మృతులు సొంత గ్రామం నుండి డక్కిలి గ్రామనికి పోతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.మృత దేహాలను పోస్టు నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సీతారామ దేవాలయం కుంబాభిషేకంలో బియ్యపు పవిత్ర రెడ్డి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్య గ్రామంలో శ్రీ సీతారామ మందిరం మహాకుంభాభిషేకం మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి శ్రీ పవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు. వారికి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు మరియు ఆయన సతీమణి ఎంపీపీ నిర్మలమ్మ ప్రత్యేక దర్శనం చేయించిన అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొయ్య గ్రామస్తులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన సైనికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న చిట్టమూరు నాయకులు



**చిట్టమూరు మేజర్ న్యూస్** గూడూరు రోటరీ భవన్ లో నిర్వహించిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో చిట్టమూరు మండలానికి చెందిన పలువురు జనసేన నాయకులు పాల్గొనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల నాయకులు పలువురు పాల్గొని ఉద్యమ సభ్యత్వాలపై చర్చించి,సమర్పించినట్లు తెలిపారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉద్యమ సభ్యుల నమోదులో చిట్టమూరు నుండి లక్ష్యాలను సాధించాలని తెలిపిన అజయ్ కుమార్ కు మండలంలోని పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు.పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు కూడా చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు జిలకర భార్గవ్ సాయి,ఉక్కు నారాయణ,నవీన్ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగోవిందపల్లిలో చలివేంద్రం ప్రారంభించిన దశరధ రామిరెడ్డి



**కోట, మేజర్ న్యూస్** కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పెద్దగోవిందపల్లిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాయపటాలమ్మ తల్లి ట్రేడర్స్ అధినేత ఇంగిలాల వెంకటకృష్ణయ్య తన తాత ఇంగిలాల శేషయ్య జ్ఞాపకార్థం ఈ కేంద్రాన్ని నిర్మించారు. గ్రామ సెంటర్‌లోని బస్సు షెల్టర్ వద్ద ప్రయాణికులు, వృద్ధులు, కూలీల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరధరామిరెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం దశరధరామిరెడ్డిని తెలుగుదేశంపార్టీ శ్రేణులు, గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వాటంబేటి చెంగలరాయులు , సిద్దవరం సర్పంచ్ ఇంగిలాల రామయ్య, తెలుగు యువత అధ్యక్షుడు చల్లా సురేష్ కుమార్, ఇంగిలాల రామ్మోహన్, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తకు అండగా దశరధరామిరెడ్డి..

## రూ. 10 వేల ఆర్థిక సాయం

**కోట, మేజర్ న్యూస్** ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త ఆర్. సుప్రియకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా నిలిచారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు చిల్లకూరు దశరధరామిరెడ్డి బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమె క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయల ఆర్థిక సాయాన్ని దశరధరామిరెడ్డి అందజేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వాటంబేటీ చెంగల రావు, తెలుగు యువత అధ్యక్షులు చల్లా సురేష్ కుమార్, ఇంగిలాల రామ్మోహన్, కుమారి శివకృష్ణ, ఇంగిలాల శివ, నెల్లిపూడి వెంకటకృష్ణ, దామరపు మురళి, వంశీ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళలకు సామాజిక భద్రత అవసరం

**- ఐద్వా నేత హేమలత**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మహిళలకు సామాజిక భద్రత అవసరమని ఐద్వా జిల్లా నేత హేమలత అన్నారు. శ్రీకాళ హస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఆదివారం మహి ళా దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మోదీ ప్రభుత్వ పాలనలో అణగారిన వర్గాల మహిళలకు సామాజిక భద్రత లేకుండా పోతోందని హేమలత ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రక్షణ చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాల ని డిమాండ్ చేశారు. మహిళలకు చట్ట సభల్లో పురుష లతో సమానంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఐద్వా మహిళలు రాధమ్మ, కమలమ్మ, సీఐటీయూ నేతలు పెనగడం గురవయ్య, గంధం మణి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ఆర్థికంగా బలోపేతం కావాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మహిళాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. అన్నమయ్య కూడలిలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఆదివా రం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలలోని మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలమైన స్త్రీ గౌరవించడం మన సాంప్రదాయమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల జీవనోపాధికి, ఆర్థిక స్వేచ్ఛా, అభ్యున్న తికు సెర్ప్, మెప్మా, మహిళా శిశు సంక్షే మ శాఖలతో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా రాష్ట్రంలో మహిళలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదిగేలా ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆర్ వివిఎస్ఎస్ శర్మ, గ్రేడ్ 1 గ్రంధాలయ అధికారి జె.శివ ప్రసాద్, వసంత, లావణ్య, మీనాకుమారి, శ్రీముఖి, రెడ్డమ్మ, నాగరాణి, ప్రమీల, సుగుణ, కుమారి, పుస్తక నిక్షిప్త కేంద్రలో పనిచేస్తున్న మహిళా నిర్వాహకులు పాల్గొన్నారు.

# యన్‌బికెఆర్‌ఐఎస్‌టీలో మహిళా దినోత్సవం



**కోట,మేజర్ న్యూస్** కోట మండలం విద్యానగర్ లోని ఎన్‌బీకేఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల నావల్ యూనిట్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మహిళా శక్తిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి. విజయ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తున్నారని తెలిపారు. మహిళల పట్ల గౌరవం, సమానత్వం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నావల్ ఎన్‌సీసీ అధికారి సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డి పలు పోటీ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల కోసం డ్రాయింగ్ పోటీలు , మహిళల కోసం మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. అలాగే ఎన్‌సీసీ క్యాడెట్లు మహిళా సాధికారతపై, మహిళల గొప్పతనంపై ప్రసంగాలు చేశారు. ప్రసంగాలలో అక్షయ, సేవిత్రెడ్డి మరియు కార్తీక్ , చిత్ర లేఖనం పోటీ లో నూరాణి, ఎస్. సంజన, గురు నికిత , పోటీలలో విజేతలు గా నిలిచారు. వారికి ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో మహిళా శక్తి పట్ల అవగాహన పెరగడంతో పాటు మహిళల గొప్పతనాన్ని గుర్తించే భావన మరింత బలపడింది. ఒక స్త్రీని ఎలా చూడాలో అందరికి అర్థం కావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది మొత్తం కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా సాగింది.

# విశ్వం హైస్కూల్ విద్యార్థులకు ఘన వీడ్కోలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జీవకోనలోని విశ్వం హై స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఆదివారం పాఠశాల ప్రగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ వారికి భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల చైర్మన్ డా.ఎన్.విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడి చదివితే తప్పకుండా విజయాన్ని సాధించగలరని తెలిపారు. పదో తరగతి విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో ఈ దశను ఒక ముఖ్యమైన మలుపుగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆశయాలను నిలబెట్టేలా సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎన్.తులసి విశ్వనాథ్, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న మంచి విలువలు, క్రమశిక్షణ, నీతిని జీవితాంతం పాటిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. విద్యార్థులు ఎక్కడికి వెళ్లినా విశ్వం విద్యాసంస్థల ప్రతిష్టను మరింత పెంచేలా ప్రవర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా అభినందించారు.

# టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శాప్ మాస్టర్స్ స్పోర్ట్స్ లీగ్స్ -- 2026 టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణం లో నిర్వహించిన పోటీలకు 35, 40, 45 సంవత్సరాల వయస్సు గల పురుషులు మహిళలకు పోటీల్లో పాల్గొన్నారు. ఈ టోర్నమెంటులో పురుషులు మహిళల, శిక్షకులు, సిబ్బంది సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్ధన్ నాయుడు, చీఫ్ జనరల్ మేనేజర్ ఎం మురళి కుమార్, అకౌంటు ఆఫీసర్ టి.అశోక్ కుమార్ టెన్నిస్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా (బ్యాడ్మింటన్) మార్చి14, 15, విజయనగరం (టెన్నిస్) మార్చి22, 23,15వ తేదీలలోజిల్లాలో పాల్గొంటారు. ఈ పోటీల ద్వారా జిల్లా స్థాయి లో ప్రతిభవంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకుని రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారు. ఇటువంటి క్రీడా పోటీలతో క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని పెంచుకొని ఆరోగ్యకరమైన జీవనశలిని ప్రోత్సహిస్తున్నామని జిల్లా క్రీడాజ్యోతి అధికారి ఎన్ శశిధర్ తెలిపారు.

## మహిళా పోలీసుల సేవలు ప్రశంసనీయం:ఎస్ఐ నాగరాజు



**చిట్టమూరు మేజర్ న్యూస్** గ్రామ సచివాలయాల నుండి మండల స్థాయి వరకు మహిళా పోలీసులు అందిస్తున్న అద్భుతమైన సేవలు ప్రశంసనీయమని చిట్టమూరు ఎస్ఐ నాగరాజు తెలిపారు.ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు చిరు కానుకను అందజేసి,సన్మానించి, సత్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని మహిళలందరికీ,మహిళా పోలీసులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఐ నాగరాజు మహిళా పోలీసులు దిశ యాప్ ద్వారా భద్రత,గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తూ,ప్రజల నమ్మకాన్ని చూరగొంటున్నారన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు,వృత్తిపరమైన సవాళ్లను అధిగమిస్తూ మహిళా సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేస్తున్నారని అభినందించారు.

## నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు సోమవార( 9వ తేదీ)ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

## పుత్తూరు మున్సిపాలిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం



**పుత్తూరు, మేజర్న్యూస్** పుత్తూరు మున్సిపాలిటీలో కమిషనర్ డి. వి. నాగేశ్వర రావు గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులను గౌరవించే సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాకర్ అసోసియేషన్ గుణశేఖర్ , మాధవయ్య నాయుడు, నరసింహులు వారి తదితరుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొని జయప్రదం చేశారు.. అలాగే ఎంపీడీఓ శ్రీదేవి గారు మరియు వారి సిబ్బంది కూడా హాజరై మహిళ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. ప్రతిరోజూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషిని గుర్తించి వారికి శాలువాలు మరియు సత్కారించి అల్పాహారం అందచేశారు. అధికారులు మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం మరియు పరిశుభ్రత కోసం మహిళ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పారిశుధ్య కార్మికుల పట్ల గౌరవం మరియు కృతజ్ఞతను తెలియజేసే మంచి సందేశం సమాజానికి చేరింది.

## శ్రీచక్ర ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎంఎల్ఏ పాశిం



**గూడూరు, మేజర్న్యూస్** గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ విజయ దుర్గ ఉప పీఠం లో మరకత మహా గణపతి శ్రీచక్ర ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొనగా నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఘన స్వాగతం పలికారు. గూడూరు పట్టణంలోని శ్రీ విజయ దుర్గ ఉపపీఠం లో అమ్మవారికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి నూతన మరకత మహాగణపతి చంద్రమౌళీశ్వర స్వామి ,సూర్యనారాయణ స్వామి, శ్రీచక్ర విగ్రహ ప్రతిష్ఠ,హోమం నిర్వహించారు. నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పెంచలకోన నరసింహ స్వామి దేవస్థానం కమిటీ మాజీ ఛైర్మెన్ తానంకి నానాజీ దంపతులు, టివిఎల్ ప్రసాద్, లాయర్ చంద్రశేఖర్, కోట మహేష్, కిరణ్ కుమార్, చంద్ర తదితరులు ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐలాపురం వెంకయ్యకు నివాళి

**తిరుపతి, మేజర్ న్యూస్:** బీసీ ఉద్యమ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య ఉమ్మడి రాష్ట్రంలోనే బీసీల ఉన్నతి కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం యూత్ హాస్టల్లో కవయిత్రి మొల్లమాంబ సాహితీ విజ్ఞాన పీఠం చైర్మన్ బీవీ కేశవులు ఆధ్వర్యంలో స్వర్గీయ ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి నగరంలోని మేధావులు బీసీ సంఘాల నేతలు, నగర ప్రముఖులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో బీసీలలో ఒక గుర్తింపు కలిగిన మహానేత అని, ఆయన చేసిన పోరాట పటిమ నేటి బిసి నాయకులకు బిసి యువతకు ఆదర్శమని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య, బీసీ సంఘర్షణ సమితి గౌరవ అధ్యక్షులు చెంచయ్య, గౌడ సంఘం నేత శ్రీనివాసులు, కవయిత్రి మొల్లమాంబ సాహితీ విజ్ఞాన పీఠం సభ్యులు జయప్రకాష్, కలవకుంట కృష్ణమూర్తి, పొన్న విజయభాస్కర్, పొన్న మురళి పలువురు బీసీ సంఘాల నేతలు శాలివాహన సంఘం నాయకులు ఉన్నారు.



# ఆధునిక మహిళ కార్యసాధకురాలు కావాలి

**మెడికల్ కాలేజీ మహిళా దినోత్సవ సభలో నగర మేయర్ డాక్టర్ శిరీష**




**తిరుపతి కరస్పాండెంట్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఏపీ హంస ఆధ్వర్యంలో తిరుపతి మెడికల్ కాలేజీ ఆవరణలోని భువన విజయం ఆడిటోరియంలో మహిళా దినోత్సవం జరిగింది. స్థానిక శాసన సభ్యులు ఆంణి శ్రీనివాసులుతో కలిసి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్‌శిరీష పాల్గొన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ మహిళ అంటే బొజ్జేసు మాత, కరనేసు మంత్రి లాంటి మాటలు వింటుంటాము. తప్పు లేదు ఎందుకంటే మహిళ బిడ్డకు జన్మనిచ్చిన నాటి నుంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దే తల్లి, గురువు మహిళే.. ఆ వరవడిని కొనసాగిద్దాం.. కానీ అంతవరకే మనం పరిమితం కాకూడదు.. సపర్యలు చేసే అపురూపమైన మహిళగానే మనం పరిమితం కాకూడదు. ఆధునిక మహిళ కార్యసాధకురాలు అని నిరూపించుకోవాలి. మనం లేని చోటు ఎక్కడుంది. భూమి నుంచి విశ్వం వరకు జరిగే ప్రతి అంశంలో ప్రగతిలో మన పాత్ర ఉన్నది. అంతగా మహిళ అభివృద్ధి సాధించినందుకు మహిళలుగా మనం సంతోషించాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈవెంట్ కాదు.. మహిళా సాధికారిత సాధనకు స్ఫూర్తి నిచ్చే రోజు.. ఒకప్పుడు మహిళకు సమాన వేతనం ఉండేది కాదు.. ఓటు హక్కు కూడా లేని రోజులు ఉన్నాయి.. క్రమేణా మన ముందుతరం పెద్దలకృషి ఫలితంగా సమాన హక్కులను సాధించుకున్నాం. అందుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళా సాధికారిత సాధనకు స్ఫూర్తినిచ్చే రోజు. నేడు ప్రతిరంగంలో పురుషుడితో సమానంగా మహిళ రాణిస్తుంది. ఈ పని మహిళ చేయగలదా అనేరోజు నుంచి ఈ పనులు మహిళలు మాత్రమే చేయగలరు అనే స్థాయికి మన ప్రగతి సాధించాము. నేను ఇక్కడే చదువుకున్నాను మేయర్‌గా ఉన్నాను.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలతో మేయర్‌గా నన్ను ఎంపిక చేసినప్పుడు.. మహిళ, డాక్టర్ వీరు ఏమి చేయగలరు అనుకున్నారు చాలా మంది.. కానీ నేను చదువుకున్న ఈ కాలేజీ నాకు నేర్పిన విద్య, నా డాక్టర్ వృత్తి నేర్పిన అనుభవాలు మీ అందరి సహకారంతో వీరు ఏమి చేయగలరు అనుకున్న వారే నేడు వీరు మాత్రం చేయగలిగారని నిరూపించుకున్నాను. అందుకు నాగురువులకు, సహచర డాక్టర్లకు మీకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. నేను చెప్పదలుచుకున్నది మహిళకు అవకాశం ఇస్తే సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహిస్తారని.. నమ్మిన నాయకుడికి విశ్వాసంగా ఉంటారని ఒక మహిళగా నేను గర్వంగా చెపుతాను. స్వయం కృషితో ఎదగాలి... అప్పుడు మాత్రమే మహిళా సాధికారిత సాధ్యం అవుతుంది.. చదువుకున్న మహిళలుగా మిగిలిన వారికన్నా మనకు ప్రత్యేక బాధ్యత ఉన్నది.. సాటి మహిళల అభ్యున్నతికి మనవంతు కృషి చేయడం మనందరి బాధ్యత. అపురూపమైన మహిళ నుంచి కార్యసాధకురాలిగా మన ప్రయాణం ముందుకు సాగాలి అందుకు ఇలాంటి సమావేశాలు ఎంతగానో దోహదపడుతాయని అలాంటి సమావేశాన్ని నిర్వహించిన నిర్వాహకులకు మేయర్ డాక్టర్ శిరీష అభినందించారు.

## కొత్తవీధి వేంకటేశ్వరస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం




**తిరుపతి, మేజర్‌న్యూస్:** కొత్తవీధిలోని కళ్యాణవేంకటేశ్వర స్వామి నూతన ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారోత్సం ఆదివారం ఉదయం వేడుకగా జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు స్వామిని దర్శించి పూజలు చేశారు. అనంతరం పాలకమండలి ఛైర్మన్‌గా జనసేనపార్టీకి చెందిన వినోద్ రాయల్ పేరును ఎమ్మెల్యే ప్రతిపాదన చేయగా పాలకమండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో ఛైర్మన్‌గా వినోద్ రాయల్, సభ్యులుగా సుధాకర్, శాంతి యాదవ్, జ్యోతి, పాటిబండ్ల మురళీ, ప్రకాష్, సుహాసిని లత, బాలుడు, ప్రతిభాలు చేత ఈఓ మునిశంకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాదాయ శాఖ పరిధిలోని ఐదు స్థానిక ఆలయాలను అభివృద్ధిపరిచేందుకు టిటిడి సహకారం తీసుకుంటామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. టిటిడి బోర్డు సభ్యులుగా ఉన్న టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాకలక్ష్మీ, బిజెపి నాయకులు టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డీ, ఎన్డీఏ కూటమి నాయకులను కలుపుకుని స్థానిక ఆలయాల అభివృద్ధికి టిటిడి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నూతన పాలకమండళ్ళపై ఎన్డీఏకూటమి ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ కోరారు. దేవాదాయ శాఖ పరిధిలోని స్థానిక ఆలయాల అభివృద్ధికి టిటిడి సాయం అందేలా చూస్తామన్నారు. కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ స్థంబాలను సహజసిద్ధంగా కనిపించేలా శ్యాండ్ బ్లాస్ట్ వేయిస్తామని టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, ఏపి హస్త కళాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజేపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పోరేటర్ లు సికే రేవతి, కుడితి సుబ్రమణ్యం, టిడిపి క్లస్టర్ ఇన్చార్జి దంపూరు భాస్కర్, అజయ్ కుమార్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, హెడిసి సభ్యులు భునపల్లి మునస్వామి, ఆర్పీ. శ్రీనివాసులు, బ్యాంకు శాంతమ్మ పాల్గొన్నారు.



## మహిళల ఆర్థికాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**కూటమి పాలనలో మహిళలకు రక్షణ కరువు**

**సీఎం నారా చంద్రబాబు నాయుడు హామీలన్నీ మోసమే**

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మహిళల ఆర్థికాభివృద్ధి, సామాజిక సమానత్వం కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సాధ్యమైందని మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయం ఆదివారం మహిళా ప్రజాప్రతినిధులకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. రాజకీయాధికారంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, నామినేటెడ్ పదవుల్లో వారికి పెద్దపీట వేసిన ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు.

**చంద్రబాబు పాలనలో మహిళలకు వంచన...** ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై సంజీవయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన సీఎం నారా చంద్రబాబునాయుడు, మహిళలకు ఇస్తానన్న ఆడబిడ్డ నిధిని అమలు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. జీతాల పెంపు కోసం అడిగిన అంగన్‌వాడీ కార్యకర్తలను నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేయించడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్‌చైర్మన్ కటకం దీపిక, మండలపార్టీ అధ్యక్షులు ఓటూరు కిషోర్ యాదవ్, సీనియర్ నాయకులు కట్టా భవాని శంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు నెలవల మమత, సుధారాణి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, సాంస్కృతికవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం జయరామయ్య, నాయకులు పేట చంద్రారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "స్త్రీశక్తి - సృష్టికి మూలం"

**శ్రీ శక్తిపీఠంలో వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ శక్తిపీఠం స్త్రీ శక్తి చైతన్యంతో పునీతమైంది. సృష్టికి మూలమైన స్త్రీ శక్తిని గౌరవిస్తూ, లోకకల్యాణార్థంపీఠంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జగద్గురువులు పరమపూజ్యశ్రీ మహాస్వామి వారి దివ్యాశీస్సులతో, పూజ్యశ్రీ మాతాజీ వారి మంగళాశాసనాలతో, అత్యంత పవిత్రమైన శ్రీలలితాపరమేశ్వరి అష్టకారికాహోమం జరిగింది. మాతృమూర్తుల సంకల్ప బలంతో సమాజం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పూజ్యశ్రీ మాతాజీ వారి సంకల్పించిన ఈ హోమంలో పాల్గొనే అవకాశాన్ని మహిళలందరికీ ఉచితంగా కల్పించారు. హోమం అనంతరం అత్యంత శక్తివంతమైన శ్రీచక్ర మేరుపూజ, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సుమారు 200మంది మహిళలకు మాతాజీ వస్త్రము, పసుపు కుంకుమలు, పవిత్రమైన శ్రీయంత్రంను ప్రసాదంగా అందజేసి దీవించారు. భక్తులందరికీ పీఠం తరపున భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ జరిగింది.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీలస్వీకరణ కార్యక్రమాన్ని జిల్లాకేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తోంది

**ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన**

**రెండేళ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోని నిరుద్యోగ భృతి**

**విద్యార్థి నేతల ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తోంది. కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యంకు మేలు జరిగేలా ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బంది పెడుతోంది. కాలేజీలకు కట్టాల్సిన ఫీజు కట్టలేక చదువు పూర్తయినా సర్టిఫికేట్లు చేతికి రాక విద్యార్థులు రోడ్డున పడ్డారు. నిరుద్యోగ భృతి ఎక్కడా అమలు కావడం లేదు." అంటూ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చంద్రగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య



జిల్లాల విద్యార్థి విభాగం నేతలతో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రతి ఏటా జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చి ఆదుకుంటామని వాగ్దానాలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రెండేళ్లు గడచినా ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఉన్నత చదువుపూర్తయిన తరువాత ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెలా 3 వేలు ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి వెంటనే అమలు చేయాలని, ఈ రెండేళ్ల పాటు ఇవ్వాల్సిన నిరుద్యోగభృతిని కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు తీర్చకపోవడంతో కార్పొరేట్ కాలేజీల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతోందని, ఆ విషయం వారి తల్లిదండ్రులకు చెప్పలేక, కాలేజీలకు వెళ్లలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం యువతను వాడుకుని అధికారంలోకి వచ్చాక వారిని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ఫీజు బకాయిలు పట్ల ప్రభుత్వం స్పందించి పేదవిద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు ఓబుల్రెడ్డి, చక్రదర్, కల్యాణ్ భరత్, జబీర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కిషోర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దినేష్, అజిత్కుమార్, సుదీర్‌రెడ్డి, నరేష్బాబు, వేణురెడ్డి, వీరమని, యుగందర్, మునిశేఖర్, పార్థసారథి, నియోజకవర్గాల అధ్యక్షులు చెంగల్రెడ్డి, స్వరూప్, లోకేష్, సురేష్, హరిబాబు, మునిలతో పాటు పలువురు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం : కలెక్టర్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధిలో మహిళలపాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం నందు ఐసిడిఎస్, డిఆర్‌డిఏ, మెప్మా, జిల్లా మహిళాసమాఖ్య సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగ రాజన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ వికాసానికి సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. చారిత్రకంగా రాయలసీమ ప్రాంతంలో చిత్తూరు, అన్నమయ్య, కడప, నెల్లూరు, తిరుపతి జిల్లాల లో పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య తక్కువగా



ఉన్నదన్నారు. ముఖ్యంగా ఆడ శిశువుల జనన రేటు తగ్గడానికి భ్రూణ హత్యలు ఒక ప్రధాన కారణమని, దీనిపై సమాజంలో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జరుగుతున్న వివాహాలలో సుమారు 12 నుండి 15 శాతం వరకు బాల్య వివాహాలే జరుగుతున్నాయన్నారు. ప్రతిసంవత్సరం జిల్లాలోసుమారు 25 వేల కాన్పులు జరుగుతుండగా, అందులో దాదాపు 10శాతం అంటే సుమారు 2,500 కేసులు 18 సంవత్స రాల లోపు బాలికలకే సంబంధించినవని వివరించారు. టీనేజ్ వయసులో గర్భధారణలు బాలికల ఆరోగ్యం సమస్యలు తలెత్తుతాయని భవిష్యత్తుపై ప్రతికూలప్రభావం చూపుతాయన్నారు. ఉత్తరాంధ్ర జిలాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య మెరుగ్గా ఉందని, అదే విధమైన మార్పు రాయలసీమ ప్రాంతంలో కూడా రావాలని ఆకాం క్షించారు. స్వయం సహాయక సంఘాలు, ఐసీడీఎస్, మెప్మా, డీఆర్‌డీఏ వంటి సంస్థల ప్రతినిధులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మహిళలకు సంబంధించిన సమస్యలపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సేవలు, త్యాగం సమాజ నిర్మాణంలో వారి పాత్రను ప్రశం సించారు. చిత్తూరు మేయర్ అముదమ్మ ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తున్న స్ఫూర్తిదాయక మహిళగా అభినం దించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ హేమలత తన భర్త హఠాన్మరణం అనంతరం కూడా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ మహిళల కోసం కృషి చేస్తున్నారన్నారు. తన వ్యక్తిగత జీవితంలో మహిళల పాత్రను ప్రస్తావిస్తూ, చిన్న నాటి నుంచి తన తల్లి చూపిన ధైర్యం, సహకారం తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో మహిళలు చూపిన మద్దతును కూడా ఆయన గుర్తుచేశా రు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్‌డిఏ ద్వారా 205 మహిళలకు పీఎం- అజయ్ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.2,94,50,000 మెగా చెక్కును జిల్లా కలెక్టర్ వారి



చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. యాదమరి మండల మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు రజియా రూ.8లక్షల విలువ చేసే ట్రాక్టర్ జిల్లా కలెక్టర్ లబ్ధిదారు లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మహిళా సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ భారతి, డిఆర్‌డిఏ, ఐసిడిఎస్,మెప్మా పిడిలు శ్రీదేవి, వెంకటేశ్వర్లు,రవీంద్ర, డిఎల్ఎస్ఏ సెక్రెటరీ ఎం.ఎస్.భారతి, పోక్సో చట్టం సంబంధించిన లాయర్ మోహన్ కుమార్ , డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ నిర్మల, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, స్టేట్ వుమన్ ప్రెసిడెంట్ వైవి రాజేశ్వరి, పెనుమూరు మండల మహిళఎంటర్ప్రెన్యూర్ అరుణ, విజయఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధి శైలజమూర్తి, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల పాల్గొన్నారు.

# సత్యవేడులో అసత్య పాలన

(మొదటిపేజీ తరువాయి)

పార్ట్-2

సత్యవేడు నియోజకవర్గం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి మైనింగ్ మాఫియాను కనుసన్నల్లో శాసిస్తూ.. కోట్లకు పడగలెత్తుతుంటే.. అమూల్యం ప్రజాగ్రహం రూపంలో తాము చెల్లించుకోవాల్సి వస్తుందే మోనని తెలుగు తమ్ముళ్లు మదన పడుతున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలోనూ.. శంకరుడి పట్ల అసమ్మతి కానవస్తోంది. ఇక ప్రజల విషయం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సత్యవేడు నియోజకవర్గం నుండి తమిళనాడుకు


శంకరా... ఎర్రమట్టి లోడెత్తే టైమైందా..!!?

ఎర్రమట్టి ని తరలించే క్రమంలో రహ దారులు ధ్వంసం అవ్వడమే కాకుండా.. దుమ్ము ధూళి వల్ల శ్వాస కోసం జబ్బుల బారిన పడుతున్నారు. రహదారికి సమీపంలోని ఇల్లు వాకిళ్ళు దుమ్ము పట్టిపోతున్నాయి. తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజక వర్గాన్ని ఉద్ధరిస్తాడని ఏరి కోరి తెచ్చుకున్న శంకర్ రెడ్డి ఇప్పుడు ఆ పార్టీకే తలపోటుగా మారాడని ప్రజలు బాహాటంగానే చెబుతున్నా రు. ప్రతిపక్ష పార్టీలు సైతం ఈసరించుకుంటున్నాయి. **శంకర్ రెడ్డి తీరును తూర్పార పట్టిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాబు బాల గురువం...** సత్యవేడు మండలంలో మైనింగ్ మాఫియా


శంకరా.. ఎర్రమట్టి లోడెత్తే టైమైందా..!!?

విస్తృతంగా సాగుతోందని, దీనికి కొందరు అధికారులు, రాజకీయ నాయకులు అండగా ఉన్నారని ఆయన ఆరోపించా రు. ప్రభుత్వం 5,000 క్యూబిక్ లోడింగ్‌కు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ, రోజుకు లక్ష క్యూబిక్ వరకు అక్రమంగా తవ్వకాలు చేసి తరలిస్తున్నారని తెలిపారు. రోజుకు 200కు పైగా టిప్పర్ లారీల ద్వారా ఖనిజ సంపదను తరలిస్తున్నప్ప టికీ, ప్రభుత్వానికి సరైన రాయల్టీ చెల్లించడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు, నాయకులు ఈ అక్రమ కార్యకలా పాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బాబు బాలగురవం విమర్శించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, కోఆర్డినేటర్ పార్టీ పనులను పక్కన పెట్టి క్వారీలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టడం సరైంది కాదన్నారు. సత్యవేడు ప్రాంతంలో సరైన రహదారులు లేవని, పాఠశాలలు తొలగించబడుతున్నాయని, కాలేజీలకు సరైన భవనాలు కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది ఉద్యోగులు ప్రతిరోజూ శ్రీసిటీకి వెళ్లే సమయంలో రహదారుల పరిస్థితి బాగోలేక తరచూగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అధికారులు, రాజకీయ నాయకులు వెంటనే స్పందించి మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని బాబు బాలగురవం డిమాండ్ చేశారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. సత్యవేడు ప్రజలకు న్యాయం జరిగే వరకు ఎంత దూరమైనా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.

# తీరంలో భూ మాఫియా ఇష్టారాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని తెలుస్తోంది.ప్రతి సంవత్సరం అధికారుల అండ, రాజకీయ నేతల పలుకుబడితో చెలరేగిపోతున్నారు. ఏటికేడు ప్రభుత్వ భూములను అప్పనంగా ఆక్రమించుకుంటూ సాగు చేస్తున్నా అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇందుకు అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్న ట్లు కూడా ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. భూ మాఫియా చేతుల్లో కోట్ల




విలువైన ప్రభుత్వ భూములను 20 ఏళ్లకు పైగానే సాగు చేసుకుంటూ కాసులను రాసులుగా మూట కట్టుకుని పబ్బం గడుపుకుంటున్నారని పలువురు ఆరోపించారు. అధికారం ఎటుంటే అటువైపు గాలివాటుగా పార్టీలు మారి పబ్బం గడుపుకుంటున్నారన్న విమర్శలూ ఉన్నాయి.కళ్లెదుటే అక్రమాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడటం లేదని ఇప్పటివరకు అధికారులు స్పష్టమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సామాన్యులు, పేదలు ఎకరం, అరెకరం ఆక్రమించుకుంటే ఆగమేఘాల మీద కొరడా ఝులిపించే అధికారు లు అప్పనంగా కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురై ఇన్ని సంవత్సరాలుగా భూమాఫియా కబంధహస్తాల్లో ఉన్నా పట్టించుకోకపోవడం వెనుక రాజకీయ నాయకుల అండదండలు మెండుగా ఉండడమే కారణమన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కొమరగుంటలో జల్లికట్టు జోష్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొమరగుంటలో జరిగిన జల్లికట్టు యువకుల్లో జోష్‌ను నింపింది. ఆదివారం కొమర గుంట గ్రామంలో జల్లికట్టు వైభవంగా జరిగింది. జల్లికట్టుకు కోడె గిత్తలను అందంగా అలంకరించి తీసుకువచ్చారు. కోడెగిత్తలకు అందమైన చెక్క పట్టీలను, నెమలి ఈకలతో తయారుచేసిన వివిధ ఆకృతులతో కూడిన బొమ్మలను కొమ్ములకు అమర్చారు. మరి కొన్నిటికి బహుమతులను ప్రకటించారు. జల్లికట్టుకు వివిధ గ్రామాల నుండి కోడెగిత్తలను తీసుకువచ్చారు. పరుగులు తీసే కోడె గిత్తలకుబహుమతులను ప్రకటించడంతో బహుమతులను చేజిక్కించుకోవడానికి యువకులు ఉత్సాహాన్ని ప్రదర్శించారు. జల్లికట్టులో పాల్గొనడానికి వచ్చిన కోడెగిత్తలను అల్లే నుండి పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ జనం పైకి వదిలారు. జనాన్ని చూసిన కోడెగిత్తలు రంకెలు వేస్తూ జనం పైకి పరుగులు తీశాయి. పట్టీల ను దక్కించుకోవడానికి యువకులు కోడెగిత్తలను నిలువరించడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్కి బిక్కుమన్నాయి. మరికొన్ని యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీశాయి. కోడెగిత్తలను నిలువరించే ప్రయత్నంలో కొంతమంది కింద పడ్డారు. జల్లికట్టు వీక్షించడానికి



వేలాది సంఖ్యలో ప్రజలు కొమరగుంటకు చేరుకోవ డంతో ఆ గ్రామం జన సంద్రంగా మారింది. జల్లికట్టును వీక్షించడానికి చెట్లను, మిద్దెలను ప్రజ లు ఆశ్రయించారు.

# వృద్ధాప్యంలో శేష జీవితం గడిపేందుకే రిటైర్మెంట్ హోమ్ ఏర్పాటు

**శ్రీ నిలయం ఏర్పాటు చేసిన యాజమాన్యానికి అభినందనలు తెలిపిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లి వద్ద అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన రిటైర్మెంట్ హోమ్ శ్రీ నిలయంను ఆదివారం అత్యంత ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, పుంగనూరు టిడిపి ఇంచార్జ్ చల్లా బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నీ ఉన్న అయిన వాళ్ళు లేక అనేక అవస్థలు పడుతున్న ఎంతోమంది వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులకు మేమున్న అంటూ చిత్తూరు పట్టణానికి చెందిన డాక్టర్ రామ లక్ష్మమ్మ కుటుంబం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు, డాక్టర్ వృత్తిలో ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించి అనేక సేవా కార్యక్రమాలు చేసి సమాజం పట్ల ప్రేమ కలిగిన ఆమె తమ వారసులుగా ఉన్న డాక్టర్ రోజా ప్రియ,డాక్టర్ నిరంజన్ రెడ్డిలు తమ ఆస్తి కే వారసులుగా కాకుండా ఆశయాలకు కూడా వారసులుగా నిలబడడం ఎంతో గర్వకారణం అన్నారు, ప్రస్తుత సమాజంలో ఎంతోమంది ఉన్నత చదువులు చదివి విదేశాలకు



వెళ్లి కన్న తల్లిదండ్రులను అనాధలుగా వదిలేస్తున్నారని, అలాంటివారికి మేమున్నామంటూ ఇలాంటి ఓల్డ్ ఏజ్ హోమ్ లు ఏర్పాటు చేయడం ఎంతోమందికి ఉపయోగకరమన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలో కూడా ఇలాంటి ఆశ్రమం ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో చుడ చైర్ పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కోడెల శివరాం, ప్రముఖులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో విశాఖ పట్టణం కమిషనర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు విశాఖ పట్టణం కమిషనర్ తేజ్ భరత్ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామిదర్శనానికి విచ్చేశారు. వారికి ఆలయ కార్య నిర్వహణాధికారి వెంకటేశులు సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాల దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి వెంకటేశులు, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.



# మహిళల పక్షపాతి చంద్రబాబు నాయుడు : ఇన్‌చార్జ్ నెలవల

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన జాతీయమహిళా దినోత్సవం కార్యక్రమాని ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్, మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీ నెలవల సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలను మహా రాణులను చేయాలన్న ఆలోచనతో ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలన్న ఆలోచనతో రోజుకు రూపాయి చొప్పున పొదుపు చేసుకోవాలని ఇందులో భాగంగానే పొదుపు సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మహిళల పక్షపాతిగా ఉంటూ పొదుపు మహిళలకు అండగా ఉంటూ బ్యాంక్ రుణాల ద్వారా వ్యాపార వేత్తలుగా చేస్తున్నారని చెప్పారు.



# మహిళ సాధికారత వైపు అడుగులు వేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి స్త్రీ ఆర్థికంగా బలపడుతూ అన్ని రంగాలలో రాణిస్తూ మహిళసాధికారతవైపు అడుగులు వేయాలని అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.రెడ్డి శేఖర్ అన్నారు. ఎస్వీ వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. వ్యవసాయ కళాశాల పూర్వ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసంతిని సత్కరించి, ఆమె వ్యవసాయ మహిళా శాస్త్రవేత్తగా అందించిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు కలెక్టరేట్లో జిల్లా సమీక్ష కమిటీ నిర్వహణ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా సమీక్ష కమిటీ సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్‌లోని వివేకానందభవన్ మీటింగ్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వప్రాధాన్యత కార్యక్రమాలు జడ్పీ నిధులు తాగునీరు ఇంజనీరింగ్ శాఖలు, ఉపాధి హామీ, రెవెన్యూ, వ్యవసాయ అనుబంధ శాఖలు వైద్య, విద్యశాఖలతో పాటు జిల్లా అధికారులు తమ శాఖల సమాచారంపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ముఖ్యఅతిథిగా ఏపీ రవాణా యువజన వ్యవహారాల క్రీడలశాఖ, చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని 37 వ డివిజన్ బిజెపి ఇంచార్జ్, చిత్తూరు బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం తెలిపారు. ఆదివారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను 37 వ డివిజన్‌లో షణ్ముగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ పారిశుద్ధ్య మహిళ కార్మికులకు షణ్ముగం దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షన్‌పై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన





కల్పించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. ఆదివారం ఉదయం కొంగారెడ్డిపల్లి వెంకటేశ్వర కాలనీలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎన్జీవో సభ్యులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో కీలక అంశాలైన గృహ వ్యర్థాలను ఇంటి వద్ద తడి, పొడిగా వేరు చేయడం, ప్లాస్టిక్ నిషేధం, పేపర్, క్లాత్ బ్యాగుల వినియోగం, హోం కంపోస్టింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కరపత్రాలు పంపిణీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల సభ్యులు భాగస్వామ్యం కావడంపై అభినందించారు. స్థానిక పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎన్జీవో సభ్యులు తాండవ మూర్తి, శోభారాణి, మురళి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

# మహిళలు అభ్యున్నతే సమాజ ప్రగతికి కొలమానం - అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, నాయకులకు ఘన వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మహిళా నాయకుల మధ్య కేక్‌కట్ చేసి, వారిని ఘనంగా సన్మానించారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు లేకపోతే విశ్వమే లేదు. అమృతమైన ఈ సృష్టికి మూల కారణం అమ్మ. మహిళా దినోత్సవం అని ఒక రోజుకే పరిమితం చేయకుండా, ప్రతి రోజూ వారిని గౌరవించుకోవాలి, స్మరించుకోవాలన్నారు. కార్మిక వ్యవస్థలో కూడా మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం, నాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, వారందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మానవాళిలో సగభాగంగా ఉన్న మహిళలు, అభివృద్ధిలో అంతకు మించిన పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం, అభ్యున్నతే ఏ సమాజ ప్రగతికైనా కీలకమైన కొలమానమని శ్రీనివాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, డిపో కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసకుమార్, డిపో అధ్యక్షుడు ఆచారి,నిర్మల, గురవమ్మ, లక్ష్మి , సరస్వతి, రాధిక, భవాని, కుప్పయ్య, టి ఎల్ మూర్తి, చంద్ర, పట్టాభి, ఈశ్వరయ్య, రామకృష్ణ, ఎంఎస్ మన్యం, ఓ కుమార్, మురళి, కె ఆర్ కృష్ణ, గంగాధరమ్, మహిళాకార్మికులు, నాయకులు పాల్గొన్నారు.



# పేరూరు పంచాయతీలో అధికారులు టిడిపి నాయకుల వారి పనులు మాత్రమే చేస్తారు

## సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ దామినేటి కేశవులు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామపంచాయతీలో అధికారులు టిడిపి నాయకుల వారికి సంబంధించిన పనులు మాత్రమే చేస్తున్నారని, సర్పంచ్‌గా ఒక చిన్న పని కూడా చేసుకోలేకపోతున్నానని సర్పంచ్ దామినేటి కేశవులు అన్నారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ సర్పంచ్‌గా ఒక రోడ్డుకు సంబంధించి చిన్న ప్యాచ్‌వర్క్ చేయమని సంబంధించిన అధికారిని అడగ్గా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,



అదే టిడిపి నాయకులకు నాకు సమాచారం ఇవ్వకుండా ఐదు లక్షల రూపాయల పనులు చేయించారన్నారు. పంచాయతీ పరిధిలో చాపల చెరువు వేలం వేయమని చాలాసార్లు సంబంధిత అధికారికి చెప్పిన పట్టించుకోలేదన్నారు. పంచాయతీ పరిధిలోనే టిడిపి నాయకులు కసింగడ్డ ఆక్రమణ చేసి నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ సిబ్బంది చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని వేయమని పలుమార్లు అధికారులకు సూచించానని పట్టించుకోలేదని, దీంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అవిలాల సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ కాలువలు ప్రభుత్వ భూములు ఆక్రమణ జరుగుతున్నాయని రెవెన్యూ అధికారులు స్పంది ంచి ప్రభుత్వ భూములలో బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. గాంధీ పురం ఎంపీటీసీ మాట్లాడుతూ ఎంపీటీసీలకు జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. తిరుచానూరు పంచాయతీలో నీటి కొరత ఉందని స్థానిక ప్రజాప్రతినిధి అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. సమావేశంలో ఎంపీపీ మాధవరెడ్డి, ఎంపీడీఓ మస్తాన్‌వల్లి, రూరల్ మండల ఎమ్మార్వో జనార్దన్‌రాజు, ప్రజాప్రతినిధు లు, గ్రామ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారి వేంచేపు మండపం ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రామచంద్రాపుష్కరని మార్గంలో వెస్ట్ పోలీస్ స్టేషన్ ఎగువభాగంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం స్థలంలో నిర్మించిన అమ్మవారి వేంచేపు మండపాన్ని ఆదివారం ఉదయం మాజీ ఎంపి టిజి వెంకటేష్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. వేంచేపు మండపంప్రారంభం తరువాత అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం పార్కింగ్‌షెడ్ నిర్మాణానికి వారు భూమి పూజ నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారి వేంచేపు మండపం భూమి పూజతోపాటు ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి అమ్మవారి



వేంచేంపు మండపం నిర్మిచారిని అభినందించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం కన్యకాపరమేశ్వరి అమ్మవారి వేంచేపు మండపం ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని టిజి వెంకటేష్ అన్నారు. వేంచేపు మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే పూర్తిగా సహకరించారని చెబుతూ ఆయనను అభినందించారు. ధనుర్మాసంలో గోదాదేవి అమ్మవారు వేంచేపు మండపంలో ఏడు రోజులు ఉంచడం ఆనవాయితీగా వస్తున్నదని నూతన మండపం ఇకపై అమ్మవారిని ఉంచుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దిండికుర్తి నరసింహులు, పసుపర్తి గోపి, సుకుమార్; సుబ్బరాజు, శిరీష పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

**బీసీ నేత జగన్నాథం ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు చీరలు జాకెట్ల పంపిణీ**

**వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు, మున్సిపల్‌పార్కు వాకర్స్ అసోసియేషన్ నాయకుడు జగన్నాథం చెప్పారు. ఆదివారం ప్రకాశం మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 200మంది మహిళలకు చీరలు జాకెట్లతో పాటు పసుపు కుంకుమ గాజులు, ఆకు, వక్క కిట్టు బ్యాగులను జగన్నాథంతో పాటు వాకర్స్ అసోసియేషన్ నాయకులు అందజేశారు. అనంతరం టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పురుషులతో పాటు మహిళలకు కూడా అన్ని రంగాలలో సమానహక్కులు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కల్పించాయన్నారు. మహిళ సాధికారతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. సమాజంలో మహిళ పాత్రను గుర్తించి గౌరవించేందుకు మహిళా దినోత్సవం ఎంతో ముఖ్యమైనదని గుర్తు చేశారు. మహిళలు సమాజ దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి, ఆర్థిక బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని జగన్నాథం చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, గోపి, చంద్ర కాంత్, గురునాథం, రాజేశ్వరి, లక్ష్మీపతి, పుష్పలత, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## భూ కబ్జాదారులపై కేసు నమోదు చేయించిన తహసిల్దార్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం కొత్తపాలెం గ్రామంలో 0.99 సెంట్ల ప్రభుత్వ భూమిపై కన్నేసిన ఆక్రమదారుడుపై కేసు నమోదు చంద్రశేఖర్ రెడ్డి. వివరాల్లోకెళ్తే మండలం కొత్తపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 96/3 లో ఉన్న అనాధీనం భూమిపై లోకేష్ రెడ్డి జంగటి కృష్ణయ్య కబ్జాకు పాల్పడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేసి రెవెన్యూ సిబ్బంది విధులకు ఆటం కలిగించడంతో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదుతో రేణిగుంట అర్బన్ పోలీసులు నిందితులపై బి.ఎన్.ఎస సెక్షన్లు 132 324(4)329(3) కింద కేసు నమోదు చేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆకమించడంతో తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు కబ్జాదారులపై శాఖపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయించామన్నారు. అనంతరం ప్రభుత్వ భూములో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.



## టీటీడీకి రూ.70 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంకు చెందిన ఎన్‌ఆర్‌ఐలు త్రిపురనేని వెంకటరత్నం, మాధురి దంపతులు ఆదివారం టీటీడీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.50లక్షలు విరాళంగా అందించారు. అదేవిధంగా ఆయన కుమారులు త్రిపురనేని విజయ్, త్రిపురనేని వినయ్‌లు కూడా శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు చెరో రూ.10లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతల ప్రతినిధి పొట్లూరి నరసింహారావు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



## రామాలయలం కుంభాభిషేకంలో మాజీ ఎమ్మెల్యే

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్య గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాలయం మహా కుంభాభిషేకం శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో ఆలయ అర్చకులు శ్రీనివాసులు, మధుసూదన్‌శర్మ సారథ్యంలో పొయ్య గ్రామపెద్దల ఆధ్వర్యంలో హోమ పూజలు జరిపి పూర్ణాహుతి వేదో యుక్తంగా నిర్వహించారు. అనంతరం కలశ ఉద్వాసన చేసి ప్రధాన కలశాలును ఆలయంలో ఊరేగించి ఆలయంలో ప్రతిష్టించిన శ్రీ సీతారాముల చిత్రపటాలకు విశేష అభిషేక పూజలు సంప్రదాయ పద్ధతిలో శాస్త్ర యుక్తంగా జరిపారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అత్యంత రమనీయంగా వేదో యుక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. వైసిపి నాయకులు పవిత్ర రెడ్డి హాజరై పూజలు నిర్వహించుకున్నారు.



## అంగన్వాడీ వర్కర్స్‌కి సన్మానం

**యాదమరి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో బంగారుపాల్యం ప్రాజెక్ట్ పరిధిలోని యాదమరి మండలంలో ని కాసిరాళ్ల సెక్టార్ అంగన్వాడి టీచర్ వానికి, యాదమరి, సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్ షకీలాకు,మాదిరెడ్డిపల్లి సెక్టార్ల నుండి అంగన్వాడి టీచర్ మమతాకు బంగారుపాల్యం సిడిపిఓ వినత శ్రీ ఉత్తమ మహిళ అంగన్వాడీ టీచర్స్‌గా ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్కు నివేదిక అందించడంతో ఉత్తమ మహిళా కార్యకర్తలకు పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారికి సన్మానం చేసి మెమెంటోను అందించి వారి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.



## హాస్యనటుడు అలీని కలిసిన మురళి రాయల్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ప్రముఖ తెలుగు చలనచిత్ర హాస్య నటుడు మహ్మద్ అలీని కలిసిన కందుకూరి మురళి రాయల్. ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం అందించారు. మురళి రాయలు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలో హాస్యనటులు మహ్మద్ అలీని కలవడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం ముందుస్తూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10వేలు జరిమాన, జైలు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** మద్యంతాగి వాహనాలు నడిపితే రూ.10వేలు జరిమానా, జైలు శిక్ష తప్పదని ఎస్సై సుమన్ అన్నారు ఆదివారం ఎస్ఆర్‌పురం మండలంలో వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ సుమన్ మాట్లాడుతూ మద్యంతాగి వాహనం నడిపితే రోడ్డు యాక్సిడెంట్లు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారి కుటుంబ సభ్యులు కూడా తెలియజేయాలన్నారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలే సమాజ అభివృద్ధికి బలం : ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** ఒక కుటుంబానికి పునాది మహిళ అయితే సమాజానికి వెన్నెముక మహిళాశక్తి అని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.ఆదివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటగిరి పట్టణములోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా ఆయన అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ మహిళలకు స్థానిక నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తల్లులు, అక్కచెల్లెమ్మలు, కుమార్తెలుగా కుటుంబాన్ని నిలబెట్టే మహిళలే సమాజ అభివృద్ధికి అసలైన బలం అన్నారు. వెంకటగిరి నేతన్నల ఖ్యాతి దేశ విదేశాలకు విస్తరించడంలో మహిళల కృషి అపారమని ఎమ్మెల్యే రామకృష్ణ కొనియాడారు. మగ్గంపై పోగులు తీయడం నుంచి అద్భుతమైన డిజైన్లతో చీరలను తయారు చేసే వరకు మహిళలు పడుతున్న శ్రమకు తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటగిరి చీరల మార్కెటింగ్‌ను ఈ-కామర్స్ వేదికల ద్వారా విస్తరించి మహిళా పారిశ్రామికవేత్తలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మార్చి 9న వెంకటగిరిలోని విశ్వోదయ డిగ్రీ



కళాశాలలో భారీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన మహిళ పారిశుధ్య కార్మికులు మెప్మా, వెలుగు, అంగన్వాడీ, పార్టీనాయకురాళ్లుకు, మహిళా జడ్పీటీసీ, ఎంపీపీ, ఏఎమ్‌సి ఛైర్మెన్‌లకు శాలవాలతో మొమోటోలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా డిఎస్ఎమ్ఎస్ ఛైర్మెన్ గంగోటి నాగేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేకఅధికారి ప్రసాద్‌రావు, వెంకటగిరి ఛైర్మన్, మాజీ ఛైర్మన్, వెంకటగిరి ఎంపీపీ, రాపూరు జడ్పీటీసీ, ఎంపీపీ, ఏపీఎంలు, కమిషనర్, ఎంపీడీఓలు విద్యార్థినిలు, మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపిలో చేరిన టీడీపీ సభ్యుడు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదకాపల్లి పంచాయతీ ఆకులవారిపల్లి గ్రామ టిడిపి వార్డు సభ్యుడు వెంకటరమణ ఆదివారం పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతోనే తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ విజయానికి కృషి చేస్తామని వెంకటరమణ స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వెంకట గౌడ మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి చేరికలు ప్రధానంగా, స్థానిక నాయకుల బలంతో పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో జరుగుతున్నాయన్నారు. మండలంలోని పెద్దకాపుపల్లి పంచాయితీ జిట్టంవారిపల్లి, ముదిరెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన 13మంది డిసెంబర్ 21వ తేది జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు యువకులపై అక్రమకేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి 41-ఏ నోటీసులు ఇచ్చి పంపిన నేపథ్యంలో వారిని మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ కలిసి ఏకష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు అనుసరిస్తున్న తీరు సమంజసం కాదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామ ని, పేదలకు మంచి చేయడానికి సిద్ధంగా ఉంటామని అప్పటి వరకు అందరం కలిసి పోరాడదామన్నారు. ఉద్యమాలతో పుట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎవ్వరు ఏమీ చేయలేరని, కార్యకర్తలు బలంగా ఉన్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అనేవిషయం కూటమిపార్టీలు గుర్తుపెట్టుకోవాలన్నారు.



## ఆరోగ్యమే మహా భాగ్యం : డీఎస్పీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహిళా దినోత్సవం, రంజన్ మాసం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం పానగల్ జుమ్లేషా పీర్‌దర్గా ఆవరణలో తిరుపతి డిఎన్ఆర్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, కార్యక్రమం స్పాన్సర్ నాగేశ్వరరావు, డిఎన్ఆర్ హాస్పిటల్ డాక్టర్ జెనీఫర్ జనరల్ మెడిసిన్, హాస్పిటల్ పిఆర్వోలు శివశంకర్, సాయిమోహన్ రెడ్డి, యుగంధర్ బాబు, సిస్టర్లు స్వప్న, జయశ్రీ, మౌనిక, ఫార్మసిస్ట్ వెంకటేష్, దర్గా నిర్వాహకులు సయ్యద్ అహ్మద్, బాబా ఫరీద్, జమ్రుద్దీన్, మహమ్మద్ అన్వర్ పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో అధికంగా మహిళలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి డిఎస్పి మాట్లాడుతూ ముందుగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని పెద్దలు చెప్పిన మాటను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.




మనిషి జీవితంలో ధనం, ఆస్తులు ఎంత ఉన్నా ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి. అలాగే తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చు అని తెలిపారు.

## ఆటోను ఢీకొన్న బొలెరో.. ముగ్గురికి గాయాలు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమ గాని పల్లి సర్కిల్ న వీం వ ం లో ఆదివారం రాత్రి బంగారు పాలెం నుండి మదన పల్లికు వెళ్తున్న ఆటోను మదన పల్లి వైపు నుండి వస్తున్న బొలెరో వాహనము ఢీ కొ న డ ం తో ఆటోలో వెళ్తున్న బంగారుపాలెంకు చెందిన సూర్య(38) రవికుమార్(40) ప్రకాష్(38) కు తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది గాయపడ్డ వారిని పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.





## పాము కాటుతో మహిళకు అస్వస్థత

**పుంగనూరు మేజర్‌న్యూస్:** నియోజవర్గ పరిధిలోని చౌడేపల్లి మండలం కొండయ్య గారిపల్లి గ్రామానికి చెందిన మల్లి సాహెబ్ భార్య సుమిం (70) ఆదివారం 6 గంటల ప్రాంతంలో ఇంటిదగ్గర బాత్రూంకు వెళ్తుండగా నాగుపాము కాటు వేయడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మహిళా సమానత్వం కోసం సిపిఐ నిరంతర పోరాటం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంసంస్త మహిళలకు సిపిఐ నియోజక



వర్గ కార్యదర్శి జనమాల గురవయ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది కేవలం శుభాకాంక్షలకో, ఉత్సవాలకో పరిమితమయ్యే రోజు కాదని అది మహిళల హక్కులసాధన కోసం సాగిన చారిత్రాత్మక పోరాటాలకు ప్రత్యేక గా నిలిచిన దినమని ఆయన స్పష్టం చేశారు. మహిళల సమానత్వం, గౌరవం, ఆర్థిక స్వాతంత్రం వంటి విలువలు కేవలం మాటల్లో పుట్టినవి కావని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా కార్మిక మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలపై తిరుగుబాటుచేసిన పోరాటాల ఫలితంగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భవించిందని వివరించారు మహిళలకు సమాన హక్కులు సమాన వేతనాలు గౌరవప్రదమైన జీవనం కోసం సిపిఐ పార్టీ ఉద్యమాలు నిరంతరం పోరాడాయని ఆ పోరాట ఫలితంగానే ప్రగతిశీల చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. మహిళలు గౌరవం సమానత్వం స్వేచ్ఛ కోసం సాగుతున్న ప్రతి ఉద్యమానికి సిపిఐ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## మహాకుంభాభిషేకంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు కుటుంబ సభ్యులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడుమండలం పొయ్యగ్రామంలో శ్రీ సీతారామ మందిరం మహాకుంభాభిషేకం కార్యక్రమం వైభవంగా జరిగింది. కుంభాభిషేకం మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. వారికి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధానకార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఆయన సతీమణి ఎంపీపీ



నిర్మలమ్మ స్వాగతం పలికి ప్రత్యేకదర్శన అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొయ్య గ్రామస్తులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐను కలిసిన ఏడీపీఎస్ నాయకులు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ బదిలీపై



వచ్చిన ఎస్సై అజయ్ కుమార్ సూళ్లూరుపేట అంబేద్కర్ ధర్మపోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఎర్ర బోతు సుబ్రమణ్యం, బృందం చింతల మాధవయ్య, ఆవుల చెంగయ్య, గోఫి, మరి కొందరు సంఘ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వారు మాట్లాడుతూ పలు సమస్యలకోసం స్టేషన్ వచ్చిన వారికి తగున్యాయం చేయాలని కోరారు.

## సిపిఎం నాయకులపై దాడి చేసినవారిని అరెస్టు చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండల సిపిఎం కార్యదర్శి మెలుగు రమేష్, కార్మిక సంఘ నాయకుడు మునస్వామిలపై దాడి చేసి గాయపరిచిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం నేతలపై దాడిని ఖండిస్తూ ఆదివారం నిరసన తెలిపారు. ప్రజా సమస్యలపై




నిత్యం పోరాడే సిపిఎం నాయకులపై దాడికి దిగడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. సత్యవేడు మండలంలోని మధనంబేడు, పేరడం, ఆంబాకం తదితర గ్రామాలలో దళితులు, గిరిజనులకు ఇంటి స్థలాలు, సాగుభూమి సమస్యల పరిష్కారానికై కరపత్రాలు పంచుతున్న రమేష్, మునస్వామిపై వైసిపి కార్యకర్తలు దాడి చేయడం దుర్మార్గమన్నారు. వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చేయాలని కోరారు. పెనగడం గురవయ్య, హేమలత, రంగయ్య, మణి, రాధమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

## వ్యవస్థలో మార్పు కోసం ఉద్యమించే వారే జనసేన ఉద్యమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగం



గా, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూరు చక్రధర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాళహస్తి నియోజవర్గం, శ్రీకాళహస్తి మండలం ముద్దుమూడి గ్రామంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా, ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేవిధంగా ముందుకు సాగుతున్నాం. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబం జనసేన కుటుంబంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో చిన్నికృష్ణ, గురు, హరి, సుధాకర్, శ్రీను, కళ్యాణ్ సురేష్, హరినాథ్, మస్తాన్, చలపతి పాల్గొన్నారు.

# విజయశ్రీ పాలనలోనే సూళ్లూరుపేట సుభిక్షం

**కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య**

**నియోజకవర్గ వికాసానికి ఆమె నాయకత్వమే శ్రీరామరక్ష**

**వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ ఖాయం**

**కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య ఆశాభావం**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గఅభివృద్ధికి మహిళా శక్తిగాతోడైన డాక్టర్ నెలవల విజయశ్రీ మళ్ళీ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎమ్మెల్యే విజయశ్రీ పాలనలోనే సూళ్లూరుపేట సుభిక్షంగా ఉందని ఆమె నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సూళ్లూరుపేటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యం**

ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ప్రజల కష్టసుఖాలు తెలిసిన మహిళా నేతగా ఆమె ప్రతి ఇంటికీ చేరువయ్యారు. విద్యావంతురాలైన ఆమె నాయకత్వంలో సూళ్లూరుపేట రూపురేఖలు మారిపోయాయి. ఆమె గెలుపు నియోజకవర్గానికి ఒక వరంలా మారిందని కొనియాడారు. మన నియోజకవర్గానికి మహిళా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వంటి విద్యావంతురాలైన మహిళ ఎమ్మెల్యేగా రావడం మనందరికీ గర్వకారణం అని ప్రజా సమస్యల పట్ల ఆమెకు ఉన్న అవగాహన, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే తపన అమోఘమని ఈ రెండేళ్లలో ఆమె చేసిన అభివృద్ధి పనులే ఆమె గెలుపుకు సాక్ష్యంగా నిలుస్తాయని కొనియాడారు. మన నియోజకవర్గానికి డాక్టర్ విజయశ్రీ వంటి విద్యావంతురాలైన మహిళ ఎమ్మెల్యేగా రావడం మనందరికీ గర్వకారణమని అంకయ్య కొనియాడారు. ఆమె నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపిస్తున్న చొరవ, అభివృద్ధి పట్ల ఆమెకున్న తపన అమోఘమని పేర్కొన్నారు.

**మంత్రి పదవి వరించడం ఖాయం...** రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని, కేవలం ఎమ్మెల్యేగానే కాకుండా వచ్చే ప్రభుత్వంలో ఆమె మంత్రి పదవిని అలంకరించడం ఖాయమని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య ధీమా వ్యక్తం చేశారు. మహిళా లోకానికి ఆమె ఒక స్ఫూర్తి ప్రదాత అని, ఆమె నాయకత్వాన్ని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం : ఎంపీపీ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం మహిళా ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం నిర్వహించారు. తదుపరి భారీ కేక్ కట్ చేసి సంబరాలు




చేసుకొన్నారు. మండల పరిధిలోని మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలను తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు విడుదల మాధవ రెడ్డి శాలువాలు కప్పి సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో మహిళా ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు ధైర్యంగా ముందు కు వచ్చి సమాజ అభివృద్ధికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. మహిళా ప్రజాప్రతి నిధులు గ్రామాల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ విముక్తి రథం100 రోజుల ప్రచారం

**ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారు ప్రారంభించిన 100రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ ద్వారా ప్రారంభించిన బాల్య వివాహ విముక్తి రథం తిరుపతి జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలు, గిరిజన గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించింది. ఈ 100 రోజుల అవగాహన కార్యక్రమం ముగింపు సందర్భంగా తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామంలో గ్రామస్తులు కొవ్వొత్తులు వెలిగించి వారి యొక్క స్పందన మరియు మద్దతు తెలియజేశారు. శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ కాలనీలో ఏపిడబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్‌హాస్టల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ తిరుపతి ఎంపీ గురుమూర్తి ఈ 100రోజుల అవగాహన కార్యక్రమంనకు మద్దతు తెలిపి, పార్లమెంటులో బాల్యవివాహాల నిర్మూలన చట్టం పూర్తిస్థాయి అమలుకు ప్రయత్నిస్తామనడం సంతోషదాయకం, ఇది కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు, సమాజంలో మార్పు తీసుకువచ్చే ఉద్యమం. బాల్య వివాహం ఒక సామాజిక రుగ్మతే కాదు పెళ్లి పేరుతో జరిగే చిన్నారిపై అత్యాచారం. ఇది చట్టం ప్రకారం నేరం. బాల్య వివాహం ఒక అమ్మాయి భవిష్యత్తును నాశనం చేసి, ఆమెను పోషకాహార లోపం, అక్షరాస్యత లేకపోవడం, పేదరికం అనే చీకటి కోణంలోకి నెడుతుందన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రజాసంఘాలు, ఎన్‌జీఓలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ ప్రచారం ఒక ప్రజా ఉద్యమంగా మారిందని ఆయన తెలిపారు. అందరి సహకారంతో బాల్య వివాహాలు లేని తిరుపతి జిల్లా లక్ష్యం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన మంచి స్పందన చూస్తే త్వరలోనే బాల్య వివాహాల లేని తిరుపతి జిల్లా బాల్య వివాహాల లేని భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని నమ్మకం కలుగుతోంది అన్నారు. బాల్య వివాహ ముక్తి రథం కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, దేవాలయ పూజారులు, చర్చ్ పాస్టర్లు, మసీదు మౌలీలు, హజరత్‌లు, వివిధ మత పెద్దలు పాల్గొని బాల్య వివాహాలు చేయకూడదని ప్రతిజ్ఞ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యకమాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన పత్రికా మిత్రులకు మరియు క్యాంపెయిన్ లో పాల్గొన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు, వార్డెన్ విజయలక్ష్మి ప్రగతి సంస్థ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ రాజా రెడ్డి, సిబ్బంది కోటయ్య, లత, మోహన్ పాల్గొన్నారు.

## కార్మికులు రాజకీయ చైతన్యంతో ఉద్యమించాలి

### తిరుపతిలో జరిగే ఏఐటియుసి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి పిలుపు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం పోరాడుతూనే రాజకీయ చైతన్యంతో ప్రభుత్వాల తీరుపై ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ తిరుపతి నగర పదవ మహాసభలు స్థానిక గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్‌లో కెవైరాజా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలు, ఆన్ లైన్ వ్యాపారాలు పెరగడంతో కార్మికులు పనులు లేక వీధుల్లో పడ్డారన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో యాప్స్ రూపొందించి కోట్ల రూపాయలు కమిషన్ తీసుకుంటూ క్షేత్రస్థాయిలో నిత్యం కష్టపడుతున్న కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడిపై భారం మోపిందన్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి అన్నారు. ఏప్రిల్‌లో తిరుపతి నగరంలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను కార్మికుల పండగ లా వేలాది మంది పాల్గొని విజయవంతం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ, నగర కార్యదర్శి ఎన్ డి రవి, కే వై రాజా బండి చలపతి.ఏఐటీయూసీ నాయకులు గోవిందస్వామి, ఎన్ శివ, శ్రీనివాసులు, ఏ బాబు.మహేంద్ర, ఏపీ బాల, వెంకటేష్.సురేష్.శెట్టిపల్లి రవి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీకాళహస్తి దస్కూల్ ఏఐరోబోటిక్ ఎక్స్ పో

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిపట్టణం దస్కూల్‌లో కోడియోటిక్‌ఎడుటెక్ సొల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏఐ రోబోటిక్ ఎక్స్ పో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ – రోబోటిక్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్ రావు జె.పవార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విశాల ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ద స్కూల్ విద్యార్థులు అత్యాధునిక ఏఐ – రోబోటిక్స్ టెక్నాలజీతో నూతన ఆవిష్కరణలు చేశారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ఏఐ టెక్నాలజీని వినియోగించి రోబోలతో ఏ విధంగా పనిచేయించుకోవచ్చో చూపించి అబ్బురపరిచారు. సీసీ కెమెరాలు బదులు ఏఐ టెక్నాలజీతో ఫోను ద్వారానే పరిసరాలను నిఘాలో ఉంచడం వంటి నూతన ఆవిష్కరణలను చేశారు. ఏఐ రోబోటిక్ ఎక్స్ పోను తిలకించిన తల్లిదండ్రులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను అభినందించి ప్రశంసించారు. ద స్కూల్లో ప్రతివారం రెండు రోజులు పాటు ఏఐ –రోబోటిక్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు పి.విశాల, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టల్

### నీటి వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు

### పూర్తిగా లోపించిన పరిశుభ్రత..పట్టించుకోని వార్డన్

### హాస్టల్ దుస్థితిపై పిజిఆర్ఎస్‌లో కలెక్టర్ ఫిర్యాదు చేస్తాం

### ఏపీ స్టూడెంట్ జేఏసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వెనుకబడిన తరగతుల విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా కల్పించాల్సిన సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయని, హాస్టల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఆర్ పల్లిలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను ఏపీ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హాస్టల్లో భయంకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని, పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని అపరశుభ్రత వాతావరణంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. తాగటానికి సరైన నీటి వసతి లేదని, కనీస సౌకర్యాలు కల్పించకుండా ఎంతోమంది విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో మధ్యాహ్నం విద్యార్థులకు 160 గ్రాములు చికెన్ పెట్టాల్సింది పోయి 50గ్రాములు కూడా పెట్టకుండా తప్పుడు బిల్లులతో పబ్బంకడుక్కుంటూ దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం బాత్రూంలో స్థానాన్ని చేసేందుకు గదులు లేక ఘోరమైన పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులు అడవిలో జీవిస్తున్నట్లు అక్కడ బ్రతుకుతున్నారని, కనీసం బాత్రూంలో క్లీన్ చేయడానికి కూడా సిబ్బంది లేరని వాపోయారు. సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులే శుభ్రపరచుకుని వినియోగించుకుంటున్నారు. సంక్షేమ హాస్టల్లో జరిగిన పరిణామాలను సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తామన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఏపీ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా చేస్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఎస్వీయూ అధ్యక్షులు నిఖిల్, సెక్రటరీ హుస్సేన్, భాష, జేఏసీ నాయకులు మహేంద్ర, ప్రకాష్, సుధాకర్, పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా నాయకులతో కలిసి వేడుకలను నిర్వహించారు. బొజ్జల బృందమ్మ మహిళా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక భారం తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సమాజంలో మహిళలు మరింత ముందుకు రావడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో మహిళలకు ఉన్న గౌరవం ఎంతో గొప్పదని బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. మహిళలకు రాజకీయంగా కూడా అవకాశాలు కల్పిస్తూ నాయకత్వ స్థానాలకు తీసుకువెళ్లే పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలుస్తోందని, మహిళా శక్తి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులతో పాటు కూటమి ప్రభుత్వం నాయకులు ఏఎంసీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.




## తిరుచానూరు పరిధిలో అక్రమ మద్యం తయారీ గుట్టు రట్టు నిందితుడి అరెస్టు మరియు రిమాండ్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**

తిరుపతి రూరల్ తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాడిపేట పంచాయతీ, శేషాద్రి నగర్ ఇందిరమ్మ కాలనీలో అక్రమంగా మద్యం తయారు చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులలో అక్రమ మద్యం, తయారీ సామగ్రి, నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే, తేదీ శనివారం ఉదయం 7:00 గంటల సమయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరుచానూరు సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ౨.౨. సుధాకర్ మరియు సిబ్బంది ౹ాజం 1064, 1637, 2117 శేషాద్రి నగర్, ఇందిరమ్మ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ మెగా సోదాలు నిర్వహించారుబ్లాక్ నెం. 40, ఇంటి నెం. ఖీ-8 వద్ద సోదాలు చేయగా ఇంట్లో నుండి తీవ్రమైన మద్యం వాసన రావడం గమనించారు. నిందితుడి ఇంట్లో పెద్దమనుషుల సమక్షంలో సోదాలు నిర్వహించారునిందితుడిని విశాఖ పట్నం, గోపాలపట్నం ప్రాంతానికి చెందిన చింతగుంట రామస్వామి నగేష్ రెడ్డి (39) గా గుర్తించారు. ఇతను ప్రస్తుతం శేషాద్రి నగర్ లోని సదరు ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఇతను గతంలో డబ్బుల కోసం చెన్నై మరియు బెంగళూరులోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ ల్యాబ్ లలో డ్రగ్ రీసెర్చ్ క్లినికల్ ట్రయల్స్ లో పాల్గొన్నట్లు విచారణలో తెలిపాడు. మద్యం తయారీ విధానం: మద్యం వ్యసనానికి బానిసైన నిందితుడు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా యూట్యూబ్ వీడియోలు చూసి ఇంట్లోనే మద్యం (వైన్) తయారు చేయడం నేర్చుకున్నాడు. నల్ల ద్రాక్ష, చక్కెర, గోధుమలు, ఈస్ట్ మరియు దాల్చిన చెక్క, యాలకులు, లవంగాలు, సోంపు, జాజి పువ్వు, బిర్యానీ ఆకులు వంటి సుగంధ ద్రవ్యాలను ఉపయోగించి, ఒక డ్రమ్ములో పులియబెట్టి మద్యం తయారు చేస్తున్నాడు. పాత సీసాలలో నింపి తెలిసిన వారికి రూ.300 లకు విక్రయిస్తూ, తానూ సేవిస్తున్నాడు.కెమికల్ అనాలిసిస్ నివేదిక ప్రకారం ఈ ఇంట్లో తయారుచేసిన మద్యంలో ఆల్కహాల్ శాతం 8.12% నుండి 8.25% వరకు ఉన్న ట్లు తేలింది. సాధారణ మద్యంలో ఇది 42% ఉంటుంది. ఈ ఆల్కహాల్ శాతం సాధారణంగా సహజ పులియబెట్టి వల్ల వస్తుంది. నిందితుడి వద్ద పెద్ద ఎత్తున వ్యాపారం చేయడానికి అవసరమైన ఖాళీ బాటిళ్లు, మూతలు, సీల్స్ వంటివి లభించలేదు.నిందితుడు తన సొంత ఆరోగ్య కారణాల దృష్ట్యా (హీమోగ్లోబిన్ పెంచుకోవాలనే ఉద్దేశ్యం తో) దీనిని తయారు చేసుకున్నప్పటికీ, అశాస్త్రీయంగా ఇంట్లో తయారు చేయడం వల్ల ఇది కలుషితమై తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అప్పుడప్పుడు ఇతరులకు కూడా అమ్ముతున్నట్లు నిందితుడు ఒప్పుకున్నందున, దీనివల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. స్వాధీనం చేసుకున్న సొత్తు 1000 సామర్థ్యం గల 4 బాటిళ్ల చీణూా లిక్కర్.-750 మిల్లి సామర్థ్యం గల 33 బాటిళ్ల నాటు మద్యం. హాలులో ఉన్న బ్లూ కలర్ ప్లాస్టిక్ డ్రమ్ములో ఉన్న 6 లీటర్ల పులియబెట్టిన మద్యం. మొత్తంగా సుమారు 34.750 లీటర్ల అక్రమ మద్యం మరియు లిక్కర్. మద్యం తయారీకి ఉపయోగించిన సుగంధ ద్రవ్యాల ప్యాకెట్లు. నిందితుడి వద్ద నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్ (చీణూా) మరియు అక్రమ మద్యం లభించినందున, నిందితుడిపై మధ్యాహ్నం 1:30 గంటలకు 56/2026 ఖ/ం 34(వ), 35 ఏపీ ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణను పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా కొనసాగిస్తున్నాయి.



## వినోద్ రాయల్‌కు అభినందనల వెల్లువ

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** పెళ్లకూరు మండలం, చెన్నప్పనాయుడుపేట గ్రామం,నుండి వచ్చిన వినోద్ రాయల్, స్థానిక కొత్త వీధి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన చైర్మన్‌గా నియమితులు కావడం, నిజంగా గ్రామానికి గర్వకారణం. చిన్న గ్రామం నుండి వచ్చి సున్నితమైన పట్టుదల, నిబద్ధత, సమగ్ర దృష్టితో ఈ ముఖ్యమైన పదవిని పొందిన ఆయన, భక్తుల, దేవాలయ అభివృద్ధి, సమాజ సేవల్లో అపార కృషి మరియు నాయకత్వ సామర్థ్యాన్ని చూపిస్తారని విశ్వాసం. వినోద్ రాయల్ ఈ విజయం,చిన్న గ్రామంలోని ప్రతిభావంతుల యువతకు ప్రేరణగా నిలుస్తుంది. చెన్నప్పనాయుడుపేట వాసులు, భక్తులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించాలని ఆశిస్తున్నారు.

## పాలారు నది చెక్‌డ్యాంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**కుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా కుప్పం మండలం కంగుంది సమీపంలోని పాలారు నది ఒడ్డున ఉన్న చెక్‌డ్యాంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఆదివారం లభ్యమైంది. స్థానికులు గమనించి కుప్పం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని తెలిపారు. మృతదేహం గుర్తు తెలియకపోవడంతో దాని గుర్తింపు కోసం పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మృతదేహానికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే కుప్పం అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరయ్యను సంప్రదించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్ 9440900733 అని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** నగరం లోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల నందు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మ్యాథ్స్ ఫార్మర్ అధ్యక్షురాలు మోహన్ కుమారి ఫోక్సు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణం లోని వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన దాదాపు 120 మందిమహిళల కు శుభాకాంక్షలు తెలియజేసి ,ప్రకృతిని కాపాడే చెట్లను , మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి సుధాకర్, యుగంధర్ బాబు, జన విజ్ఞాన వేదిక సభ్యులు గళ్ళా రంగనాథం నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మ్యాథమెటిక్స్ పోరం సభ్యులు స్వప్న చంద్రమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 13న శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 13వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో మార్చి 17 నుండి 25వ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మార్చి 13న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

# మహిళా సాధికారత తోనే ప్రపంచ మహిళా దినోత్సవానికి సార్థకత..

**-సంకారపు జయ శ్రీ**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** అంతర్జాతీయంగా మహిళలందరూ అన్ని రంగాలలో అన్ని విధాల ఎలాంటి వివక్షతలకు గురికాకుండా పురుషులతో సమానంగా సమగ్ర అభివృద్ధి సాధించిన నాడే మనం ఏటా జరుపుకునే ప్రపంచ మహిళా దినోత్సవానికి సార్థకత అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు, మహిళా అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ అన్నారు.ఆదివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కేటీ రోడ్డులోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం నందు జరిగిన మహిళా సదస్సులో వారు మాట్లాడుతూ..1917 లో రష్యాలో మహిళలు రొట్టె అలాగే శాంతి కోసం చేసిన సమ్మెకు గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1975 నుంచి ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రకటించింది అన్నారు.ఒకనాటి మాతృ స్వామిక వ్యవస్థలోని స్త్రీలు స్వేచ్ఛ సమాన తత్వంతో పాటు కుటుంబ సమాజ నిర్వహణలో ప్రధాన అధికారం కలిగి సక్రమంగా తమ విధులు నిర్వహించేవారు అన్నారు. అయితే పితృ స్వామిక వ్యవస్థ బలపడే క్రమంలో భౌతికంగా బలవంతులైన పురుషులు స్త్రీలను అన్నింట చులకన చేస్తూ వారి హక్కులు క్రమంగా హరించేలా వంటింటికే పరిమితం చేస్తూ పిల్లనికనే యంత్రాలుగా భావిస్తూ అణచివేత పీడన దోపిడీలకు గురిచేస్తూ రావడం బాధాకరమన్నారు.కుటుంబం సమాజంలో పనిచేసే ప్రదేశాలలో జీతభత్యాలు చెల్లింపుల్లో మహిళలు వివక్షతను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎక్కువ తక్కువ అంటూ మనుషుల మధ్య కుల విభజనతో పాటు మహిళల్ని అందులోను అట్టడుగు వర్గ మహిళలను మరింత తక్కువ చేస్తూ సమాజ నిర్వహణలో ఘోరమైన నియమ నిబంధనలు ధర్మం పేరుతో విధించబడ్డాయన్నారు.మహిళా అభ్యుదయానికి ప్రభుత్వాలు చేయాల్సింది చాలా ఉందని ఆర్థికపరమైన రైతులతో పాటు స్థానిక సంస్థలు చట్టసభల్లో కూడా రిజర్వేషన్లను మహిళల జనాభా దామాషాలో పెంచి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్నారు.ఈ విధంగా అన్ని రంగాల్లో అన్ని విధాల మహిళా సాధికారత జరిగినప్పుడే ఈనాటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంపూర్ణ శాతకర్త చేకూరునట్లు అవుతుందని వారు స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు కంభం లోకయ్య, ప్రధాన కార్యదర్శి మార్గచార్యుల మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్ర, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జ్యోతి,ఉపాధ్యక్షులు మునిరాజా, ఆనంద్, షరీఫ్, పూజ, వసంత, మధు, పద్మనాభం, ఆర్కే యాదవ్, రాజశేఖర్ తదితర బీసీ నాయకులు పాల్గొని డాక్టర్ రోజారమణి డాక్టర్ వనజాక్షమ్మ, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కృష్ణవేణి, వివిధ రంగాలలో ప్రతిభావంతులైన 50 మంది మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం స్థానిక కరకంబాడి రోడ్డు లోని వినాయక సాగర్ నందు వినాయక సాగర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200 మంది మహిళా వాకర్స్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్ సెంటర్ నేషనల్ కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ విచ్చేశారు.ఈ సందర్భంగా మహిళా వాకర్స్ కు ఆటల పోటీలు,పాటల పోటీలు, కోలాటాలు,పలు రకాలైన పందాలను పెట్టి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అభివృద్ధికి మహిళల కీలకమని మరియు వారికి సముచిత స్థానాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు నడుము బిగించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ చైర్మన్ అర్కాట్ కృష్ణ ప్రసాద్ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి, కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి కృష్ణమూర్తి, రామస్వామి, రామేశ్వరరావు, శాంతి, తనూజ కమలమ్మ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# రాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**రేణిగుంట మేజర్ న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహి ళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం కరకంబాడి పంచాయతీ లోని రాస్ సి.ఆర్సీ భవనము నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది మహిళా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు సాంప్రదాయక దుస్తులతో అంగరంగ వైభవంగా కోలాటాలు, సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా శ్రీ కాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గా తల్లి బొజ్జల బృందమ్మ విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో బృందమ్మ మాట్లాడుతూ మహిళా అంటే బోజేషు మాత, కరణేషు మంత్రి ఇలాంటి మాటలు వింటుంటాము. తప్పులేదు ఎందుకంటే మహిళ బిడ్డకు జన్మనిచ్చిన నాటి నుంచి ప్రయోజకురాలిగా తీర్చిదిద్దే తల్లి, గురువు అని తెలిపారు. అనంతరం రాజ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ , ప్రతి సంవత్సరం మహిళా సంఘాల ద్వారా మహిళా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. మహిళలు ఆర్థిక క్రమ శిక్షణతో పాటు కుటుంబ పాలన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహిం చాలని అదేవిధంగా ఒక కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే ఆ ఇల్లు స్వర్గధామం అని కొనియాడారు. అనంతరము వయోవృద్ధులకు దుప్పట్లు, గర్భవతి మహిళలకు శ్రీమంతాలు, బియ్యము, అందించినారు. అదే విధంగా వినికిడి సమస్య ఉన్నవారికి వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ ఉచితంగా అందజేశారు. టైలరింగ్ లో శిక్షణ పొందిన వారికి ధృవీకరణ పత్రాలను అందించారు. మహిళలకు మాంగల్యం కిట్టుని అందించినారు. మహిళల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో రాస్ కార్యదర్శి మమత ,అధ్యక్షులు సుబ్బరత్నమ్మ , జిల్లా కో-ఆపరేటివ్ డైరెక్టర్ లక్ష్మీ, డి.జి.యం రామ్ కుమార్, స్థానిక టీడీపీ నాయకులు బుజినాయుడు, రాస్ డైరెక్టర్ నాగరాజు , రమేష్ రెడ్డి, రవి సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

**- రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య**
**- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**




**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట వేమా స్కూల్ నందు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను పదిమందిని ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య అధ్యక్షతన మహిళా దినోత్సవ వేదిక అధ్యక్షురాలు రొటీరియన్ కుసుమకుమారి ఆధ్వర్యంలో ఎక్సయిజ్ సిఐ అరుణ్ కుమారి, నాయుడుపేట మున్సిపాలిటీ మేనేజర్ ఉరుకుందమ్మ, అమ్మ ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణి, జడ్పీ హైస్కూల్ ఎస్ ఏ ఇంగ్లీష్ స్నేహలత, శంకర్ లాల్ నపియా దేవి.వేమా కాలేజ్ కరస్పాండెంట్ సునీత కు శాలువాలు కప్పి మెమొంటోస్ ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా నేడు భూమి మీదే కాక ఆకాశ హద్దులు దాటి అనేక విజయాలు వారి ఖాతాలో వేసుకోవడం జరిగింది మనమందరం చూస్తున్నాము. మహిళలకు మనమందరము అండగా ఉంటే మరి ఎంతో విజయాలు సాధించి ప్రపంచానికే ఒక మార్గదర్శకులుగా ఉంటారు ఇంటిలో ఒక స్త్రీ ఏ విధంగా బాధ్యతలు నిర్వహిస్తూ కుటుంబాన్ని చక్కబెడుతుందో అలాంటి స్త్రీకి విజయం సాధించే దానికి మనమందరం ప్రోత్సహిస్తే మరెన్నో విజయాలు సాధించగలరని అలాంటి వారిని గౌరవించడం చాలా ఆనందంగా ఉందని మీరు మరింత ఉన్నత స్థాయి ఎదిగి మరెందుకు ఆదర్శంగా ఉండాలని కోరడం జరిగింది. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ మేము ఇన్ని విజయాలకు మూల కారణమైన తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు కుటుంబ సభ్యుల అండదండలతో ఇది సాధించామని తెలిపారు. ఆయా రంగాల్లో ఎన్నో ఆటుపోటులతో ప్రతినిత్యం పోరాడుతూనే ఉంటామని దీనికి సమాజం కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే విజయాల సాధిస్తున్నాము ప్రతి ఒక్క మహిళ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలంటే మరింత ఉన్నతమైన ఆలోచనలతో ముందడుగు వేయాలని విజయం సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగితే మొదటలో ఎన్ని అవరోధాలు అవమానాలు వచ్చిన మొక్కపోని దీక్షతో సాధన చేస్తే ఎలాంటి పరిస్థితులైన సరే ఎదుర్కొని విజయం సాధించగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, గోపినాథ్, జనార్దన్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, హరిబాబు, చంద్రశేఖర్, కె.వి ప్రసాద్, శంకర్ లాల్, రామమోహన్ కుసుమ కుమారి పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం

**-300 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు**
**- 50 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు. తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తరలింపు**




**నాయుడుపేట,మేజర్ న్యూస్:** ప్రజారోగ్యమే ధ్యేయంగా సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే నాయుడుపేట రోటరీ క్లబ్ మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం స్థానిక శ్రీ వేమ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో భారీ ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, సెక్రెటరీ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో ఈ శిబిరానికి నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన లభించింది.అరవింద్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ గౌరీ శంకర్ సారథ్యంలోని నిపుణుల బృందం సుమారు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించింది. వీరిలో చూపు మందగించిన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. అలాగే, 50 మందికి శుక్లాలుఉన్నట్లు గుర్తించి, వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించేందుకు తిరుపతిలోని అరవింద్ ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో తరలించారు. వేమ డిగ్రీ కాలేజీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాలంటీర్లుగా వ్యవహరించి రోగులకు సేవలందించారు.

**చూపు దేవుడిచ్చిన వరం**
**– ప్రెసిడెంట్ నాగూరయ్య**

ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూమనిషికి చూపు అనేది దేవుడిచ్చిన గొప్ప వరం అని మారుతున్న జీవనశైలి, కాలుష్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ యజ్ఞంలో భాగస్వాములైన డాక్టర్లకు, సభ్యులకు కృతజ్ఞతలు" అని తెలిపారు. శిబిరానికి విచ్చేసిన వారికి రొటేరియన్ శంకర్ లాల్ కుటుంబ సభ్యులు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ సందీప్, డాక్టర్ దీప్తి, డాక్టర్ అనుదీప్, రామచంద్ర రెడ్డి, రామ్మోహన్, చంద్రశేఖర్, హరిబాబు, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, సుజయ కుమార్, శశిధర్, చంద్రమోహన్ రెడ్డి, ముని మోహన్, ప్రసాద్, శ్రీనివాసులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగరాల ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పాకాల,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా,పాకాల మండలం, మోగరాల ఉన్నత పాఠశాలలో ఆదివారం కృష్ణాపురం ప్రగతి గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్" మరియు తిరుపతికి చెందిన వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో డి బి సి ఎస్ వారి సహకారంతో వైద్యాధికారులు కేశవ్, సాహిత్య మరియు వారి వైద్య బృందంతో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు 'ఉచిత కంటి వైద్య శిబిరం' నిర్వహించినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు నాయుడు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి పరిసర గ్రామాల నుంచి 111 మంది హాజరు కాగా వారిలో దగ్గరి చూపు ,దూరపు చూపు మరియు కంటి శుక్లం వంటి సమస్యలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు ఇచ్చారు.తదుపరి కంటి శుక్లం శస్త్రచికిత్సకు అర్హులైన 30 మంది రోగులకు ఉచిత ప్రయాణ, భోజన సౌకర్యాలతో తిరుపతికి తీసుకువెళ్లి వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రిలో "శస్త్ర చికిత్స చేయించిన అనంతరం వారికి ఉచితంగా మందులు అందజేసి వారి స్వగ్రామాలకు తీసుకెళ్లనున్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సహాయ కార్యదర్శి మునిస్వామి నాయుడు, క్యాంపు ఇంచార్జి జీవన్ రావు , వనపర్తి వెంకట సిద్ధులు మరియు విద్యార్థి వలంటీర్లు పాల్గొన్నారు.



# సేవా ప్రతిభలకు గుర్తింపు విద్యార్థులకు మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రధానం




**ఏర్పేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో గత 15 సంవత్సరాలుగా బాలల హక్కుల కోసం ప్రగతి సంస్థ పనిచేస్తోంది. బడి బయట పిల్లలను, బాలకార్మికులని బడిలో చేర్పించడం, బాల్య వివాహాలను నిర్మూలించడం, బాలల సంఘాలు, కిషోర బాలికల సంఘాల ద్వారా పిల్లలకు అనేక రకాలైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం,పాఠశాలలు, అంగన్వాడీ మౌళిక వసతులను మెరుగు పరచడం, స్టెమ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రాంతాలలో సమస్యల పరిష్కారం కోసం అడ్వకసిలు చేయడం ద్వారా గత 15 సంలు నుండి ప్రగతి సంస్థ పనిచేస్తున్న గ్రామాల్లో అభివృద్ధి దిశగా ప్రయాణం సాగుతోంది. ప్రగతి సంస్థలో రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, ఏర్పేడు మండల కో ఆర్డినేటర్ శిరీష దశాబ్ద కాలంగా ఈ సేవలు చేస్తున్నందుకు గాను చైల్డ్ రైట్స్ అండ్ యు బెంగళూరు వారు గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన వేడుకలో వీరికి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. సందర్భంగా ప్రగతి పని చేస్తున్న గ్రామాల నుంచి సైన్స్ విభాగంలో డిగ్రీ చదువుతూ గ్రామంలో ఆదర్శవంతంగా ఉన్నా బాలల సంఘాల సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేకల గంగోత్రి, చైతన్యపురం తోటి సౌమ్య అంజిమేడు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో తమ సిబ్బందికి, పిల్లలకు అవార్డులు రావడంపై ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ హర్షం వ్యక్తం చేశారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే దేశం మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తుంది.**
**- ఎస్.వి గ్రూప్స్ అధినేత బి.యం దయానిధి**







**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.వి గ్రూప్స్ అధినేత బి.యం దయానిధి, డాక్టర్ చిత్ర నాగరాజ్, ఐడిపిఎస్ డైరెక్టర్ బి.లోహిత కృష్ణలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాలు మరియు కుటుంబ వ్యవస్థలో ముఖ్యమైన బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజ పురోగతికి బలమైన పునాది వేస్తున్నారని ఆయన అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే దేశం మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. మహిళల విద్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన మరియు నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందని చెప్పారు. మహిళలు విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపారం వంటి అనేక రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు**

**మహిళల సంక్షేమమే ధ్యేయం.. కూటమి ప్రభుత్వంలోనే మహిళలకు రక్షణ : ఎమ్మెల్యే నాని**

**నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు మంజూరైన సుమారు 520 కోట్ల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ**





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆడబిడ్డల చిరునవ్వులోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉంది. గత ఐదేళ్ల అరాచక పాలనలో మహిళలకు కరువైన గౌరవాన్ని, భద్రతను పునరుద్ధరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం చంద్రగిరిలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన తన సతీమణి పులివర్తి సుధా రెడ్డితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దంపతులకు క్లస్టర్, బూత్ ఇన్చార్జీలు, మహిళలు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెలే దంపతులు ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ సభ ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే పులివర్తి సుధా రెడ్డి, మహిళలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి



లో ప్రారంభించిన విప్లవాత్మక పథకాలు చంద్రగిరి నియోజకవర్గంలోనూ ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్న పిలుపుతో, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి పట్టణ సమీపంలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఈ నూతన పథకాలను అధికారికంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఈ పథకాలను ప్రారంభించడం మహిళా సాధికారతకు నిదర్శనమని తెలిపారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తండ్రి ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు దక్కుతుందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో మహిళలు ఎదుర్కొన్న సమస్యలను తొలగించి, వారి గౌరవం మరియు భద్రతను పునరుద్ధరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆడబిడ్డల ఉన్నత విద్య కోసం 'ఎన్టీఆర్ విద్యాలక్ష్మి', వారి వివాహ ఖర్చులకు సహాయంగా 'ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి' పథకాల ద్వారా లక్ష రూపాయల వరకు పావలా వడ్డీకే రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం "తల్లికి వందనం", ఉచిత గ్యాస్ సిలిండర్లు (దీపం), ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో మొండిగా తీసుకువచ్చిన వివాదాస్పద భూ హక్కు చట్టాన్ని, రిజిస్ట్రేషన్లలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ఉన్న లొసుగులను సరిచేసి, ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలోని వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని, అందులో పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ఉపాధ్యాయులుగా ఎంపికై ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందిస్తున్నారని సుధా రెడ్డి తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పథకాలు గురించి ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా "తల్లికి వందనం" వంటి పథకాల ద్వారా కుటుంబాల్లో తల్లుల పాత్రను గౌరవిస్తూ వారికి ఆర్థిక సహాయం అందించే చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. మహిళల విద్య, ఉపాధి, ఆరోగ్యం మరియు ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే సతీమణి, మహిళా నాయకురాలు సుధా రెడ్డి మాట్లాడుతూ మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా పారిశ్రామికవేత్తలుగా కూడా ఎదగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో జ్యూట్ బ్యాగుల తయారీ, పచ్చళ్ల తయారీ, కుట్లు, ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ పార్లర్, హ్యాండీక్రాఫ్ట్ వంటి పలు స్వయం ఉపాధి రంగాల్లో డ్వాక్రా మహిళలకు శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. మహిళలు చైతన్యవంతంగా సమాజంలో కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని సుధారెడ్డి పేర్కొన్నారు. మహిళలు స్వయంశక్తితో, స్వతంత్రంగా ఎదగాలని, వారికి అన్ని రంగాల్లోనూ కూటమి ప్రభుత్వం తరపున పూర్తిస్థాయి ప్రోత్సాహం అందిస్తామని పులివర్తి సుధా రెడ్డి స్పష్టం చేశారు. పురుషులకు ఉద్యోగ రీత్యా ఒక వయసు వచ్చాక రిటైర్మెంట్ (పదవీ విరమణ) ఉంటుంది, కానీ మహిళలకు తమ జీవితాంతం కుటుంబ బాధ్యతల నుండి విరామం ఉండదని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. పిల్లలను క్రమశిక్షణతో, ప్రేమతో పెంచి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లులదేనని, మనం మన ఇరుగుపొరుగు వారితో ఎంత ఆప్యాయంగా ఉంటామో, సమాజంలోని ఇతర మహిళలతో కూడా అదే గౌరవంతో ప్రవర్తించాలని ఆమె హితవు పలికారు. కుటుంబం పట్ల బాధ్యతతో, సమాజం పట్ల గౌరవంతో ప్రతి మహిళ తల ఎత్తుకొని బతకాలని సుధారెడ్డి తెలిపారు. ఈ వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా డ్వాక్రా మహిళలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మహిళా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా



గౌడుగు చింత పంచాయత్ సెక్రటరీ శ్రీదేవి విచ్చేశారు. మహిళా సాధికారతపై వారు సమాజంలో మహిళలను గౌరవిస్తున్న విధానాన్ని వివరించారు. ప్రతి కార్యక్రమంలో మహిళలు ఉంటారు ప్రతి కుటుంబం లో మహిళ ఉంటుందని, ప్రపంచంలో మహిళల అభ్యున్నతే అభివృద్ధికి కారణమని, సమ సమాజ నిర్మాణంలో అమ్మగా,చెల్లిగా,అక్కగా, భార్యగా సేవలందించేటువంటి మహిళ గొప్ప వరమని మాతృమూర్తిగా, స్త్రీ మూర్తిగా సమాజంలో వెలుగు ఉంటుందని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొన్నారని ఆమె కొనియాడారు. గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు మాట్లాడుతూ సమాజంలో మహిళ యొక్క సాధికారతను అభివృద్ధిని ప్రతి ఒక్కరు కూడా ప్రశంసనీయమన్నారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరు కూడా గౌరవంగా ఉండాలని మహిళల దినోత్సవం చాలా ఘనంగా జరపడం, ప్రతి పురుషుల యొక్క కర్తవ్యం అన్నారు. ప్రతి కుటుంబానికి మూలం మహిళలే అని న సృష్టికి మూలం కూడా మహిళలని రవీంద్ర బాబు తెలిపారు దాదాపు 30 మందికి పైగా మహిళలు పాల్గొనడం జరిగింది గ్రంథాల అధికారి తాళ్ల రవీంద్రబాబు మహిళలకు స్టీల్ క్యారియర్లు బహుమతులుగా అందజేశారు ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శ్రీదేవి, గ్రంథాలయం అధికారి తాళ్ల రవీంద్రబాబు, మహిళలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెలబల్లి నందు 10 వ తరగతి 2011-12 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థుల పక్షపాతి పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ మునికృష్ణా రెడ్డి హాజరయ్యారు.బయట ప్రదేశాలలో వివిధ ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరూ ఏకమవడంతో తమ ఆత్మీయ మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.ముందుగా ఉపాధ్యాయని ఉపాధ్యయులకు హృదయ పూర్వకంగా పూర్వ విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం తమకు పాటలు నేర్పిన ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలుతాతో సత్కరించి మూమెంటోని అందచేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు గురువులని కంటే కూడ తమ తల్లితండ్రులను గౌరవించాలన్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువులతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ పుష్పలత, రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రసాద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పార్థసారథి, సురేష్ బాబు, కుమార్ , శారద, పివి రమణయ్య, హరిబాబు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 'సఖి వన్ స్టాప్ సెంటర్' ప్రారంభం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మిషన్ శక్తి పథకం కింద 'సఖి వన్ స్టాప్ సెంటర్'ను ఆదివారం ప్రారంభించారు. ఆసుపత్రి కమిటీ ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి త్రిలోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పి.కె.ఎం పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ సురేష్‌బాబులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కేంద్రాన్ని ప్రారంభించారు.



వారు మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా మహిళలకు అత్యవసర సహాయం, చట్టపరమైన సలహాలు, వైద్య సేవలు మరియు కౌన్సిలింగ్ సేవలు ఒకే చోట అందించబడతాయని తెలిపారు. మహిళలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా 181 మహిళల సహాయ కేంద్రానికి ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చని అధికారులు వివరించారు. మహిళల భద్రత, గౌరవం మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళల సాధికారత, భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, మహిళలకు అవసరమైన అన్ని సేవలు ఒకే చోట అందే విధంగా ఈ 'సఖి వన్‌స్టాప్ సెంటర్' ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు.

## చెక్‌డ్యాంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కుప్పం మండలం కంగుంది సమీపంలోని పాలారు



నది ఒడ్డున ఉన్న చెక్‌డ్యాంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఆదివారం లభ్యమైంది. స్థానికులు గమనించి కుప్పం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని తెలిపారు. మృతదేహం గుర్తు తెలియకపోవడంతో దాని గుర్తింపు కోసం పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మృత దేహానికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే కుప్పం అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరయ్యను సంప్రదించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్ 9440900733 అని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## రౌడీషీటర్లు, అనుమానితులకు పోలీసుల కౌన్సిలింగ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు



జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు అనుమానితులకు పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. వారికి చట్టాన్ని గౌరవిస్తూ సత్ప్రవర్తనతో మెలగాలని, సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని సూచించారు. సమాజ శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు.అలాగే భవిష్యత్తులో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## ఆర్టీసీలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని



స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం (డిపిటిఓ) లోని సమావేశ మందిరం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ కమర్షియల్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ నిర్మల అధ్యక్షతన మహిళా సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్,డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి. బాలాజీ,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ విశ్వనాథ్,ఈస్ట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ స్వాతి, శక్తి టీం ఏఎస్ఐ గిరిజ,ఆర్టీసీ పర్సనల్ అధికారి చాందిని,సూళ్లూరుపేట డిపో మేనేజర్ బి. కళ, తిరుపతి జిల్లాలోని అన్ని విభాగాల మహిళా ఉద్యోగులు అలాగే వివిధ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో మహిళా ఉద్యోగుల పాత్ర గురించి అలాగే స్త్రీ శక్తి పథకం సంస్థ నందు ప్రవేశపెట్టినప్పటి నుంచి చక్కగా పనిచేసే రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ప్రశంసలను పొందిన సంస్థ ఆర్టీసీ అని కొనియాడారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని కోరారు.సంస్థలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు సులూరుపేట డిపోకు చెందిన కోటమ్మ, సత్యవేడు డిపోకు చెందిన పి.సరిత, భద్రత విభాగం చెందిన దేవి, ఆఫీసు సిబ్బంది చందన,అదేవిధంగా జమీలను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి 500 రూపాయల నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగింది.

## గుత్తార్లపల్లిలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**కుప్పం, మేజర్‌న్యూస్:** గుడుపల్లి మండలంలోని గుత్తార్లపల్లి గ్రామంలో ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు వివిధ అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుప్పం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ యాదవ్ గ్రామాన్ని సందర్శించి స్థానికులతో సమావేశమై పలు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'ధైర్య స్పర్శ' కార్యక్రమం లక్ష్యాలు, మహిళలు, బాలికల రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. బాల్య వివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, చిన్న వయసులో జరిగే వివాహాలు పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. అలాగే రోడ్డు భద్రతకు సంబంధించి వాహనదారులు పాటించాల్సిన నియమాలను వివరించి, హెల్మెట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అపరిచిత ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు.




పిల్లలపై జరిగే లైంగిక దాడులను నిరోధించేందుకు అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి కూడా వివరించి, అనుమానాస్పద సంఘటనలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇళ్లలో దొంగతనాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను తెలియజేస్తూ గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు.

## వైకాపా కాటప్పగారిపల్లి పంచాయతీ నూతన కమిటీ అధ్యక్షులుగా పి.రెడ్డి వరప్రసాద్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:**



మండలంలోని కాటప్పగారి పల్లి పంచాయతీకి చెందిన పి.రెడ్డి వరప్రసాద్ (ఎగువ ఎద్దుల వారిపల్లి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కమిటీ నందు గ్రామ కమిటీలో అందరి సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మాజీ సర్పంచ్ పాల్యం చిరంజీవి తెలియచేశారు. ఎన్నికైన సందర్భంగా, పూతలపట్టు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, పాల ఏకరి రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా లను కలసి వీరందరికీ శాలువాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రెడ్డి వరప్రసాద్ మాట్లాడుతూ, తనకు వచ్చిన ఈ సదా అవకాశాన్ని వైఎస్ఆర్సిపి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని, పంచాయతీ ప్రజలను కలుపుకొని ప్రతి ఒక్క కార్యకర్త కొరకు అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల వారిలో యూత్ అధ్యక్షులుగా ఇ.బాలాజీ (ఎద్దుల వారి పల్లి ) ఎస్సీ విభాగ అధ్యక్షులుగా పి గంగాధరం. (ఎద్దుల వారి పల్లి ) రైతు విభాగం అధ్యక్షులుగా ఇ.విజయ్ కుమార్ (ఎద్దుల వారి పల్లి) మహిళ విభాగం అధ్యక్షురాలిగా టి. భువనేశ్వరి (దిగువ ఎద్దుల వారి పల్లి) సోషల్ మీడియా అధ్యక్షులుగా జి. మోహన్ బాబు (ఎగువ ఎద్దుల వారి పల్లి) వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరిని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, రాష్ట్ర పాలయకరి సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా అభినందిస్తూ రాబోవు రోజుల్లో వైయస్సార్ సిపి పార్టీ కోసం శాయశక్తుల కృషి చేస్తూ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని వైయస్సార్సీపి పార్టీ విజయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. త్వరలో బంగారుపాలెం వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, మండల ఎంపీపీ వైస్ ఎంపీపీ లను, త్వరలో కలవనున్నట్లు రెడ్డివరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర పాలయకరి సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా కాటప్పగారి పల్లి పంచాయతీ నుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

## బృందావన్ ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:**



నగరంలోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల నందు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మ్యాథ్స్ ఫోర్మర్ అధ్యక్షురాలు మోహన్ కుమారి ఫోక్సు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణం లోని వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన దాదాపు 120 మందిమహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి ,ప్రకృతిని కాపాడే చెట్లను, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.సుధాకర్, యుగంధర్ బాబు, జన విజ్ఞాన వేదిక సభ్యులు గళ్ళా రంగనాథం నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మ్యాథమెటిక్స్ పోరం సభ్యులు స్వప్న చంద్రమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**రేణిగుంట మేజర్ న్యూస్:** మహిళా ఓదార్పు సంఘం, ఆషా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రేణిగుంట పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆషా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు పలువురు మహిళలను పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ సంఘం నాయకురాలు దేవరాల నిర్మల మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల పరిస్థితి చాలా ఇబ్బందుల్లో ఉందని, దీనికి ఈ సమాజం, పాలకుల వ్యవస్థ కారణమన్నారు. పసిపిల్లల పైన లైంగిక అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అదేవిధంగా డ్రగ్స్ ప్రభావంతో మహిళలపై అత్యాచారాలు పెరుగుతు న్నాయన్నారు. సామాజిక మాధ్య మాలలో అశ్లీల దృశ్యాల వల్ల కుటుంబ వ్యవస్థ మనుగడ కూడా ప్రశ్నార్థ కమైందన్నారు. స్త్రీ విద్య, స్వేచ్ఛ, భద్రత అంశాలలో అభివృద్ధి సాధించాలంటే మహిళల చైతన్యమే ప్రధాన ఆయుధం అన్నారు. ఆషా స్వచ్ఛంద సంస్థ నాయకులు జూలియన్ రాజు మాట్లాడుతూ మహిళల పోరాటానికి, మహిళల సేవ కొరకు ఆషా స్వచ్ఛంద సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. మహిళా సంఘం గౌరవ సలహాదారు పి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు కూడా ఉన్నత విద్య అభ్యసించడానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాళ్ళు అజ్జమ్మ, సుశీలమ్మ, దివ్య, రజని ,సుష్మా, పాల్గొన్నారు.

# కుప్పంలో కడ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో ఆదివారం కుప్పం ఎంఎఫ్ సి ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి.ఎస్. మునిరత్నం , పికేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళలకు మ్యూజికల్ చైర్స్ వంటి పలు క్రీడా పోటీలు నిర్వహించగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన ఉత్తమ మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అవార్డులు ప్రదానం చేసి వారిని ఘనంగా సత్కరించారు. మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ ఫ్రాంటియర్ మార్కెట్ మైనా మహిళా ఫ్యూర్ ఎజ్మార్ట్ వంటి సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అతిథులు సందర్శించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు కుప్పం నియోజకవర్గ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గంగమాంబ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు రూరల్ మండలంలోని కోల మాసన పల్లె పంచాయతీ పరిధిలో ఉన్న దిగువ కల్లాడు గ్రామంలో వెలసియుండు గంగమాంబ సర్కిల్ వద్ద శ్రీ ఆరిమాను గంగమాంబ జాతరలో పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కు విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి ఘన స్వాగతం పలికి బ్యాండ్ వాయిద్యాలతో ఆహ్వానించి ఆరిమాను గంగమాంబ తల్లిని భక్తిశ్రద్ధలతో మాజీ ఎమ్మెల్యే దర్శించుకోవడం జరిగింది. ఆయనకు సెలవా కప్పు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు భాస్కర్ రెడ్డి, బాలాజీ నాయుడు, అమర్నాథ్ రెడ్డి, చెంగారెడ్డి,విశ్వనాథరెడ్డి,భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పలమనేరు మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎస్టియూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి మరియు శ్రీనివాసులు, పిహెచ్సి డాక్టర్ లహరి,చిత్తూరు జిల్లా ఎస్టియూ ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాజ్ , మండల ఎస్టియూ అధ్యక్షులు రామమూర్తి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ఆచారి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయ రంగంలో మహిళల కృషిని అభినందించారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికే కాకుండా, కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయిన మహిళా ఉపాధ్యాయులందరికీ కూడా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్‌లో మహిళలది కీలకపాత్ర

**పలమనేరు మేజర్‌న్యూస్** స్వచ్ఛభారత్ సాధనలో మహిళలది కీలకపాత్ర అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ప్రధాన కార్యదర్శి పుష్ప అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర అన్నారు. ఇంటి నుంచి దేశం వరకు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ద గలిగే శక్తి మహిళలకే ఉందన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ మాధవి, డాక్టర్ రజని మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లులదేనన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకెళుతున్నా అక్కడక్కడ జరిగే అమానుషాలు బాధాకరమన్నారు. ఈ సందర్భంగా 20 మంది పారిశుద్ధ్య కార్మికులను తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి. తులసినాథం నాయుడు, జెటిడి నిర్వాహకులు ధనంజయరామకృష్ణప్ప సంయుక్తంగా సత్కరించి వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, చంద్రశేఖరయ్య, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, నాగశివ, జ్ఞానేశ్వర్, కుబేర నాయుడు, అమరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్ఆర్ కళ్యాణ మండపంలో డ్వాక్రా మహిళలు, ఐసిడిఎస్ సిబ్బంది, పకృతి వ్యవసాయ మహిళ సిబ్బంది నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు లక్షాధికారులు కావడమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులను ప్రవేశపెట్టిందని , మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది మన టిడిపి ప్రభుత్వం మేనని అన్నారు . మహిళలను ఎవరైనా కించపరిచే విధంగా మాట్లాడితే వారు శిక్ష అర్హులు అవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆఫీస్ సిబ్బంది వెలుగు ఆఫీస్ సిబ్బంది డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు .

## ఆర్టీసి డిపోలో ఘనంగా మహిళా దినోత్సవం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్, న్యూస్.** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఆర్టీ సి డిపోలో నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని. పురస్కరించుకొని ముందుగా కేక్ ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకు పోతున్నారని అన్నారు. అంతే కాకుండా మహిళలు సాధ్యమైనంత వరకు ఆర్టికంగా అందరితో సమానంగా ఎదగాలని కోరుకుంటారు. గతంలో స్త్రీలు ఇంటికే పరిమితం అయ్యో వారు 'కాలానికి అనుగుణంగా క్రింది స్థాయి నుంచి చట్ట సభల్లో ఉన్నారని చెప్పారు. రాష్ట్రపతిగా ఉన్నది కూడ మహిళే ఉండటం మహిళల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి పోలయ్య, షాజహాన్, రాథయ్య, వెంకటయ్య, రమేష్, రమణయ్య, మునిబాబు, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ వికాసం మహిళలపై ఆధారపడి ఉంది




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** విశ్వం యావత్తు మహిళల పై ఆధారపడి ఉందని ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత పేర్కొన్నారు. ఆదివారం నగరం లోని స్థానిక ఏపీ ఎన్జీ జీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా అధికారులు పద్మమ్మ పట్టు పరిశ్రమల శాఖ, పద్మజ, జిల్లా ఉపాధి కల్పనాధికారి, లక్ష్మి, పౌరసరఫరాల శాఖ, అరుంధతి, నీటిపారుదల శాఖ, నిరోషా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడంతోపాటు, అభివృద్ధిని ఎలా సాధించాలనే అంశాలను గూర్చి వివరించారు. అనంతరం మహిళలకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జీవో జిల్లా అధ్యక్షులు రాఘవులు, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు,చిత్తూరు తాలూకా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.